జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 05 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 270 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:27 AM , సూర్యాస్తమయం : 05:53 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## హెల్త్ సెక్యూరిటీ బిల్లు

**లోక్‌సభలో ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ**

**న్యూఢిల్లీ,డిసెంబరు4(ప్రజాజ్యోతి):** లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును

మిగతా1 2లో..

## ఎసిబి వలలో ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్

**దాదాపు వందకోట్ల ఆస్తుల గుర్తింపు**

**హైదరాబాద్,డిసెంబరు4(ప్రజాజ్యోతి):** అక్రమాస్తుల కేసులో రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. దాదాపు వందకోట్ల

మిగతా 2లో..



## వెల్ కమ్ టూ ఇండియా

- భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్
- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ,డిసెంబరు4(ప్రజాజ్యోతి):** రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు

మిగతా 2లో..

# ఆదిలాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## వ్యాపార కేంద్రంగా, వ్యవసా య క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం



- రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం
- నిధులు ఇస్తా.. మళ్ళీ వస్తా..
- యూనివర్సిటీ ఆదిలాబాద్‌కు ఇస్తాం
- అది ఎక్కడ నెలకొల్పాలో మీరే నిర్ణయించుకోండి
- ఏడాదిలో ఎయిర్పోర్ట్ నిర్మాణం పూర్తి చేస్తాం
- త్వరలో చెనాక- కొరాట ప్రాజె క్టు పనులు పూర్తి చేసి సాగు భూములకు నీరు అందిస్తాం
- మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం
- బిఆర్ఎస్ పార్టీ ఇక భూస్థాపిత మే
- బిఆర్ఎస్ లో ఇక పైసల పం చాయితీ లే
- గ్రామాల్లో మంచి సర్పంచులను ఎన్నుకోండి
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా

**ప్రజా పాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాను వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆ దర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి అన్నారు. గురు వారం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర కా ర్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గను లు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆదిలాబాద్ శాస నసభ్యులు పాయల్ శంకర్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు ఇతర ప్ర జా ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శిలాఫలకా లను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఏర్పాటుచేసిన బహి రంగ సభలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడు తూ నాలుగు కోట్ల ప్రజల సంక్షే మానికి

మిగతా 12లో..

# గుర్తింపు కోసం నేను పనిచేయను..

- రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఏఐ
- 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్
- వేయికోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తాం
- క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణ గ్లోబల్ లీడర్
- నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబరు4(ప్రజాజ్యోతి):** రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంట ెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన


మిగతా 2లో..




## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

**పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ**

**హైదరాబాద్,డిసెంబరు4(ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది.



తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని

మిగతా 2లో..

## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

**భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు**

**ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 3(ప్రజాజ్యోతి):** భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను

మిగతా 12లో..

## సర్ ప్రక్రియ కోసం అదనపు సిబ్బంది

**రాష్ట్రాలకు సుప్రీం కీలక సూచన**

**న్యూఢిల్లీ,డిసెంబర్4(ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ పక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి


మిగతా 12లో..

# సైబర్ నేరగాళ్ల షాక్

## పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్

**హైదరాబాద్,డిసెంబర్ 3(ప్రజాజ్యోతి):** తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి

మిగతా 12లో..




# హెల్డ్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం




- పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే కుట్రలు
- బీఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దుచేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించిన కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 3(ప్రజాజ్యోతి):** హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్

మిగతా 12లో..

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

**వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్**



**రాయపూర్,డిసెంబరు4(ప్రజాజ్యోతి):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్–దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడించారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయట పడిన మావోయిస్టులు

మిగతా 2లో..

# సంపాదకీయం

## సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది.కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్నీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి. అప్పుడే కొంతలో కొంతయినా విజయం సాధించవచ్చు.

## ఎసిబి వలలో ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి..

ఆస్తులు ఉన్నట్లుగా గుర్తించారు. ఏడీ శ్రీనివాస్ నివాసం, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు తెలంగాణ, ఏపీ, కర్ణాటకల్లో భారీగా ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు. మొత్తం ఆరు ప్రాంతాల్లో సోదాలు చేసిన అధికారులు.. రాయదుర్గం మైహోంభుజలో ప్లాట్, కర్ణాటకలో 11 ఎకరాల వ్యవసాయ భూమి, అనంతపురంలో 11 ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్లాట్లు, నారాయణపేటలో రైస్ మిల్లు, 3 ప్లాట్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు. సోదాల్లో రూ.5లక్షల నగదు, 1.6 కిలోల బంగారం, 770 గ్రాముల వెండి, 2 కార్లు, పలు పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది.

# వాయు కాలుష్యంతో మనుగడే ప్రశ్నార్థకం..

మొదటిపేజీ తరువాయి..

పీల్చే గాలి విషతుల్యమైతే మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. జీవులు, వృక్షాలు, మనుషులు—ప్రతి జీవకోణాన్నీ దెబ్బతీస్తున్న ఆ మౌనహంతకుడు 'వాయు కాలుష్యం'. శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాదు; ప్రకృతి సౌందర్యాన్ని, జలచరాలను, మన నివాసాలను, కట్టడాలను కూడా ఇది నిరంతరం కొరుకుతున్నదన్న విషయం ఆందోళన కల్గిస్తుంది. వృక్షాలలో కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలిగిస్తూ, ఇళ్ల గోడల రంగును మార్చేస్తూ, సహజసిద్ధ ప్రదేశాల నాణ్యతను క్షీణింపజేస్తూ వాయుకాలుష్యం ప్రమాదకర దిశగా సాగుతోంది.

ఇటీవల ప్రముఖ వైద్య జర్నల్ లాన్సెట్ ప్రచురించిన పరిశోధన స్పష్టంగా చెబుతోంది—దిల్లీ, హైదరాబాద్, బెంగళూరు, ముంబయి వంటి దేశంలోని ప్రధాన నగరాల్లో ప్రతిరోజూ జరిగే అకాల మరణాల్లో 7%కు కారణం కలుషిత గాలేనని. ఒక్కప్పుడు ఈ సమస్య మహానగరాలకు మాత్రమే పరిమితమని అనుకునేవారు. కానీ ఇప్పుడు చిన్న పట్టణాలూ ప్రమాద సూచికలను అధిగమిస్తున్నాయి.

శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు—రాష్ట్రంలోని దాదాపు ప్రతి పట్టణం వాయు నాణ్యత పరంగా ఆందోళనకర స్థాయికి చేరింది. సీఆర్ఈఏ (Center for Research on Energy and Clean Air) గణాంకాలు చెబుతున్నాయి—గతేడాది సెప్టెంబరులో దేశంలోని అత్యంత కలుషిత 10 నగరాల్లో విశాఖపట్నం ఆరు రోజులు, విజయవాడ మూడు రోజులు కనిపించాయి. 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 26 పట్టణాలు 67 అత్యంత కలుషిత ప్రాంతాల జాబితాలో అయిదుసార్లు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

జాతీయ కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) స్పష్టం చేస్తోంది—రాష్ట్రంలోని 13 ప్రధాన నగరాలు జాతీయ వాయు నాణ్యత ప్రమాణాలను అందుకోవడంలో విఫలమయ్యాయి. వీటిలో విశాఖ, గుంటూరు, నెల్లూరు, కడప, రాజమహేంద్రవరం వంటి కీలక పట్టణాలే ఉన్నాయి.

వాయునాణ్యత సూచీ (AQI) 101–200 మధ్య ఉంటే 'నాసిరకం', 201–300 మధ్యైతే 'అనారోగ్యకరం'. రాష్ట్రంలో సగటు ఏక్యూఐ 110–140 మధ్య ఉండటం 'ఆరోగ్య రిస్క్' పెరిగిందనడానికి నిదర్శనం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం పీఎం2.5 కణాల సాంద్రత ఘన మీటరుకు 5 మైక్రోగ్రాములు మించకూడదు. అయితే రాష్ట్రంలో ఇది 30–45 మైక్రోగ్రాములు—అంటే ఆమోదయోగ్య పరిమితికి 6–9 రెట్లు ఎక్కువ. నిపుణుల హెచ్చరిక ప్రకారం, ఈ గాలిని రోజూ పీల్చడం అనగా రోజుకు రెండు సిగరెట్లు కాల్చినంత దుష్ప్రభావం. పీఎం10 విషయంలో మరింత ఘోరం. అనుమతించబడిన పరిమితి 15 మైక్రోగ్రాములు కాగా, రాష్ట్రంలో ఇది 70–80 మైక్రోగ్రాముల వరకు నమోదవుతోంది.



1998లో రాష్ట్రంలో పీఎం2.5 వార్షిక సగటు 17.8 మైక్రోగ్రాములు కాగా, 2024 నాటికి ఇది 70–80% పెరిగింది. విశాఖలో పీఎం2.5 స్థాయి 2019లో 97 నుండి 2024లో 120కి పెరగడం, విజయవాడలో 57 నుండి 61కి పెరగడం ప్రజల ఆరోగ్యంపై ఉన్న ముప్పును రుజువు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ప్రత్యక్షంగా వాయుకాలుష్యం బారిన పడుతున్నారు.

పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది మరింత ప్రమాద సూచకమేనని వైద్య నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాయుకాలుష్యం అనేది కేవలం పర్యావరణ సమస్య కాదు; అది ప్రత్యక్షంగా ప్రాణాలను ముప్పుతెచ్చే మహమ్మారి. ప్రభుత్వమే కాదు—పౌరులూ, పరిశ్రమలూ, నగర పాలక సంస్థలూ కలిసి చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర దశ ఇది. లేకపోతే మనం పీల్చే గాలి మనకే శత్రువవుతుంది.

– ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి,
సీనియర్ జర్నలిస్టు,
9032042014.

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

మొదటిపేజీ తరువాయి..

త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మీడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మి తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్మం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.

## హెల్త్ సెక్యూరిటీ బిల్లు

మొదటిపేజీ తరువాయి..

ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు.


# గుర్తింపు కోసం నేను పనిచేయను..

మొదటిపేజీ తరువాయి..

క్వాంటం పవర్డ్ ఎకానమి స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్టక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్‌లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశర చేసే 'డైరెక్షన్' అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్'కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా 'ఫండ్స్ ఆఫ్ ఫండ్స్'ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. 'ఇండస్ట్రీ డే' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు.



# వెల్ కమ్ టూ ఇండియా




మొదటిపేజీ తరువాయి..

జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.

ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా
గెజిట్ నెం.153/2025
సంఖ్య.జి2/781/2025 తేది: 07-11-2025
భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము
ఫారం -VII
(Declaration) రూఢీ ప్రకటన
నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని పొల్కూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.38½ గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (MJR-1/MR-15) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.38½ గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (MJR-1/MR-15) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.
షెడ్యూల్
గ్రామము:పొల్కూర్ మండలం:తాడూర్ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం./ ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc. | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 304 | పట్టా | మెట్ట | 0.22 | దేసాని గాల్ రెడ్డి తండ్రి వాసుదేవారెడ్డి (0.22) దేసాని నవకాంత్‌రెడ్డి తండ్రి గాల్‌రెడ్డి దేసాని గురునాథ్‌రెడ్డి తండ్రి గాల్‌రెడ్డి | 303 | 306 | 125 | 329 | [illegible] | [illegible] | [illegible] | 0.22 |
| 2 | 306 | పట్టా | మెట్ట | 0.16 | చంద్రమ్మ భర్త రామస్వామి (0.04) పెరుమాళ్ల ఉషన్న తండ్రి రాములు (0.08) పెరుమాళ్ల ఈశ్వరమ్మ భర్త రామస్వామి (0.01) పెరుమాళ్ల వెంకటయ్య తండ్రి రాములు (0.03) కావలి అంజనేయులు తండ్రి వెంకటయ్య పెరుమాళ్ల సాయిలు తండ్రి రాములు లక్ష్మి శేరి భర్త మల్లేష్ దేసాని నవకాంత్‌రెడ్డి తండ్రి గాల్‌రెడ్డి దేసాని గురునాథ్‌రెడ్డి తండ్రి గాల్‌రెడ్డి దేసాని గాల్ రెడ్డి తండ్రి వాసుదేవారెడ్డి | 304 | 307 | 125 | 305 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 307 | పట్టా | మెట్ట | 0.00½ | గాని హరిత భర్త కృష్ణ కుమార్ (0.00 1/2) జాజాల వెంకటయ్య తండ్రి అంగయ్య జాజాల శ్రీనివాసులు తండ్రి అంగయ్య జాజాల తిరుపతయ్య తండ్రి అంగయ్య జాజాల వెంకటమ్మ భర్త నారాయణ | 306 | 308 | 125 | 306 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | మొత్తము | | | ఎ.0.38½ గుంటలు | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉందును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ వల్ల ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్
DIPR RO.No.909/LA/PP/Advt/Pub/2025-26

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ -19 ఖో ఖో పోటీలకు విద్యార్థిని వై నందిని



**మంచిర్యాల, 04, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్–19 ఖో ఖో పోటీలకు తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్ మంచిర్యాల విద్యార్థిని వై నందిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చన్న తెలిపారు .తెలంగాణ అండ్ జూనియర్ కాలేజ్ మంచిర్యాల ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వై నందిని రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరఫున ఈనెల 5 నుంచి 7 వరకు సికింద్రాబాద్ లోని వెస్లీ జూనియర్ కాలేజ్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంతుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున నుంచి మంచి ప్రదర్శన కనబరిచి రాష్ట్రం స్థాయి ఎంపికైన విద్యార్థిని వై నందిని ని మంచిర్యాల జిల్లా డిఐఈఓ అంజయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ కళాశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి బి బాబురావు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పిడి ఎన్ సుదీప్, మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు

## ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో సమస్యల పరిష్కారంలో ముందు ఉంటుంది

• టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి





**మంచిర్యాల, 04, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి తెలిపారు. నిరంతరాయంగా కొనసాగుతున్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం మంచిర్యాల జిల్లా గవర్నమెంట్ ఐటీఐ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, రెవెన్యూ డివిజనల్ ఆఫీసు మంచిర్యాలలో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి ఏ.సతీష్ కుమార్ లు హాజరు అయ్యారు. జిల్లా లోని ఐటీఐ డిపార్ట్మెంట్ల నుంచి మొత్తం 102 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు నిరంతరాయంగా కష్టపడి అన్ని శాఖల ఉద్యోగులు డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి వై.రమేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రాజు, సంయుక్త కార్యదర్శి శ్రీమతి పద్మ లత, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రకాష్ ఐటీఐ శాఖ, రెవెన్యూ శాఖ, వైద్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అసత్యపు ప్రచారాలు,రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు - ఎస్.ఐ గొల్లపెల్లి అనూష



**జన్నారం, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పార్టీలను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో గాని, ప్రజా వేదికల పైన వ్యక్తులను ఉద్దేశించి గాని, సామూహిక ఉద్రిక్తతకు దారి తీసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, అసత్యపు ప్రచారాలు చేయడం, తప్పుడు సమాచారాన్ని పంపించడం, దుష్ప్రచారం చేయడం వంటివి ఎన్నికల నిర్వహణ చట్టాలకు విరుద్ధమని, అలాంటి వారిపై చట్టం పరంగా కఠినమైన చర్యలు తీసుకోబడునని ఎస్సై గొల్లపల్లి అనూష హెచ్చరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించే ప్రవర్తన పై వర్తించే న్యాయమైన శిక్షణల ప్రకారం అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయబడునున్నారు. అందువల్ల ప్రతి అభ్యర్థి ప్రతి పార్టీ కార్యకర్త మరియు ప్రతి ఓటరు ఎన్నికల వాతావరణాన్ని ప్రశాంతంగా శాంతియుతంగా కొనసాగించేందుకు సహకరించాలన్నారు. అనుమానాస్పద ప్రచారాలు లేదా దుష్ప్రచారాలు చేసిన వారిని అధికారులకు తెలియజేస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోబడునున్నారు.

## అభివృద్ధి చేసే పార్టీలో చేరికలు-ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**జన్నారం, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి చూసే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండలంలోని చింతలపల్లె గ్రామ బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ వొజ్జల లచ్చన్న, కాశెట్టి రాజన్న, లచ్చన్న, గాజుల రమేష్ ,గడ్డం మల్లయ్య, శేఖర్, సత్తన్న లు గురువారం రోజున ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జన్నారం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య రాజనీతి భావితరాలకు స్ఫూర్తి





• పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

రామగుండం కమిషనరేట్‌లో కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు

**మంచిర్యాల, 04, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మాజీ ముఖ్యమంత్రి రోశయ్య రాజనీతి భావితరాలకు స్ఫూర్తి అని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కొనియాడారు . ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, ఆర్థిక మంత్రి గా, ప్రజాసేవకుడిగా దీర్ఘకాలం సేవలందించారని అన్నారు . కొణిజెటి రోశయ్య వర్ధంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రోశయ్య రాజకీయ ప్రస్థానం, నిస్వార్థ ప్రజాసేవ, సాదాసీదా జీవన పద్ధతి, పరిపాలనా నైపుణ్యం వంటి అంశాలను స్మరించుకున్నారు. ప్రజలకు అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. సమాజ సేవలో, ప్రజా సంక్షేమంలో రాజకీయ నాయకులు చూపాల్సిన నైతిక విలువలు, పారదర్శకత, వినయశీలత ఆయన వ్యక్తిత్వంలో అభివృద్ధి చెందిన కీలక లక్షణాలని సీపీ గుర్తు చేశారు. కొణిజేటి రోశయ్య నిరంతనం ప్రజాసేవలో నిమగ్నమయ్యారని, మహనీయులు ఆశలను సాధించేందుకు ప్రతి ఒక్కరి తమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఎ ఓ శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఐ లు, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రోషయ్య వర్ధంతి



**మంచిర్యాల, 04, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ కే రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన చేసిన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ బి రాజ మనోహర్, మున్సిపల్ మేనేజర్ ఎస్ కరుణాకర్, కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్యను పరిష్కారించాలి


• పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
• ధన్యవాదాలు తెలిపిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘాలు



**మంచిర్యాల, 04, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్య పరిష్కారం కావడం లేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం పార్లమెంట్‌లో మరోసారి లేవనెత్తారు . సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్యపై మరోసారి దృష్టి సారించారు. గత సమావేశంలో ఇదే అంశాన్ని లేవనెత్తిన విషయం గుర్తుచేస్తు , మాజీ కార్మిక , గనుల శాఖ మంత్రి కాకా వెంకటస్వామి ప్రవేశపెట్టిన పెన్షన్ పథకం 30 నుంచి 35 సంవత్సరాలైనా సరైన రీతిలో అప్‌డేట్ కాలేదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. చాల మందికి పెన్షన్ ఇప్పటికీ 500 నుంచి 1000 మధ్యే ఉండడం తీవ్రమైన అన్యాయం అని , గతంలో సీఎంపీఎఫ్‌కి టన్నుకు 20 కేటాయించినప్పటికీ పెన్షన్ రివిజన్ అమలు కాలేదని పార్లమెంట్ దృష్టికి, బొగ్గు మంత్రి దృష్టికి తెలిసేలా మాట్లాడారు . ప్రస్తుత జీవన వ్యయం 8 వేల నుంచి 10 వేల వరకు పెరిగిన నేపథ్యంలో కనీసం పెన్షన్ 10 ఇవ్వడం అత్యవసరమని ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమస్య పై రిటైర్డ్ కార్మికులు కోర్టులో కేసు వేసి న్యాయం కోసం పోరాడు తున్న విషయాన్ని కూడా ఆయన వివరించారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సరైన న్యాయం చేయాలని, సీఎంపీఎఫ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పీకర్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఎంపికి ధన్యవాదాలు తెలిపిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘాలు ...రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంపుదల అంశం పై మళ్లీ ఒక్కసారి పెద్దపల్లి ఎంపీ పార్లమెంట్ లో ప్రస్తావించి తేమ గోడు ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి మరో సారి తెలిఅజేసినందుకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం ఒక ప్రత్యేక సమావేశం లో తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిలాలని, పోరాడుదాం కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల కోసం అని నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. పై విషయాన్ని ప్రస్తావించినందుకు ఎంపి వంశీ కృష్ణకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కూడా ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్ప కరుణా, కటాక్షాలు అందరికి ఉండాలి

• ఆల్ఫోర్స్ అధినేత వి.నరేందర్ రెడ్డి స్వామి





**మంచిర్యాల, 04, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** అయ్యప్ప కరుణా, కటాక్షాలు అందరికి ఉండాలని ఆల్ఫోర్స్ అధినేత వి .నరేందర్ రెడ్డి స్వామీ కోరారు . మంచిర్యాల పట్టణం సుర్యనగర్‌లోని మల్లెత్తుల రాజేంద్రపాణి స్వగృహంలో గురువారం హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమన్ని భక్తీ శ్రద్ధలతో దిగ్విజయంగా నిర్వహించారు. ఇందులో అయ్యప్ప దీక్షలో ఉన్న ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి కూడా పాల్గొని పూజలను చేశారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ, నేడు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ ను ఏర్పాటు చేసిన మల్లెత్తుల రాజేంద్రపాణి కుటుంబానికి కూడా అయ్యప్ప స్వామి ఆసేస్సులు ఉన్నడాలని కోరారు. కొండ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు అయ్యప్పను కీర్తిస్తూ పాడారు. ఇందులో శ్రీరాంపూర్ కాలనీకి చెందిన స్వాములు, మంచిర్యాలకు చెందిన స్వాములు భాస్కర్ల రాజేష్ స్వామి, రాయలసీమ స్వామి, బొడ్డు లక్ష్మణ్ గురుస్వామి, శబ్దశాసుల, రమణయ్య గురుస్వామి, శ్రీనివాస్ ఇతర స్వాములు, ఇతర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ సంక్షేమానికి మరో అడుగు



• జిల్లాలో నూతన పోలీసు భవనాల ప్రారంభం
• ఆధునిక వసతులతో కూడిన నూతన పోలీసు భవనాలు
• ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి



**నిర్మల్, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఈ రోజు గౌరవ రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి తన పర్యటనలో భాగంగా ఎల్లపల్లి వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది కొరకు నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించారు.పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ నిర్మాణాలు, భవిష్యత్‌లో నిర్మల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయనున్నాయి.అనంతరం, నూతన జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఈ ఆధునిక భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన పనిస్థలం, నివాస వాతావరణం అందించడమే కాకుండా, జిల్లాలో సేవల నాణ్యతను పెంచేందుకు దోహదపడతాయని అన్నారు. నిర్మల్ పోలీసింగ్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని, ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని అన్ని స్థాయి అధికారులను డీజీపీ సూచించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి తో పాటు, ఎం.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి, ఐ.జి.పి(పి అండ్ ఎల్)ఎండీ.టి.జి.పి.హెచ్.సి రమేష్, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల , జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,పోలీస్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి కార్యక్రమం

• రోషయ్య ముఖ్యమంత్రిగా, మంత్రిగా చేసిన సేవలు మరువలేనివి
• అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా, మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహ రెడ్డి, హార్టికల్చర్ అధికారి రమణ, ఎల్డీఎం రామ్ గోపాల్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గృహ సముదాయాల భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే







**నిర్మల్, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ గృహ సముదాయాల భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డితో పాటు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, కలెక్టర్ అభిలాష్ అభినవ్ , అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ , అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఎస్పీ రాజేష్ మీనన్ పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ గృహ సముదాయాల ప్రారంభానికి శంకుస్థాపన చేసి, భవనాలను పరిశీలించారు.

# పొగమంచులో ప్రాణాలు రక్షించేది జాగ్రత్తలే!

## రోడ్లపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జానకి సూచనలు

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : శీతాకాలం తీవ్రత పెరగడంతో జిల్లా వ్యాప్తంగా ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు దృశ్యమానత తగ్గిస్తున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశంపై డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్ నగర్ ఎస్పీ దారావత్ జానకి సూచించారు. పొగమంచు




కారణంగా రోడ్లు, సిగ్నల్స్, పాదచారులు, వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని ఆమె హెచ్చరించారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు సిద్ధం కావడం, నెమ్మదిగా నడపడం, లోబీమ్ లైట్లు ఉపయోగించడం వంటి కీలక సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. పొగమంచు వల్ల లేటుగా గమ్యం చేరుకునే అవకాశం ఉందని ముందుగానే బయలుదేరాలి. అతివేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలి. హైబీమ్‌కు బదులుగా లోబీమ్, ఫాగ్ లైట్లు ఉపయోగించాలి. ముందున్న వాహనానికి తగినంత సురక్షిత దూరం పాటించాలి. లేన్లు మార్చకుండా నిర్దేశిత ట్రాక్‌లోనే నడపాలి. కిటికీ అద్దాలు కొద్దిగా దించుకోవడం ద్వారా దృష్టి మెరుగవుతుంది. పొగమంచు తీవ్రంగా ఉన్నప్పుడు వాహనాన్ని ఆపి పరిస్థితి సాధారణం అయ్యాక ప్రయాణం కొనసాగించాలి. వైపర్లు, అద్దాలు శుభ్రంగా, డిఫ్రాస్టర్లు పనిచేసేలా చూసుకోవాలి. ముందుగానే ఇండికేటర్లను వాడి వెనుక వాహనదారుకు సంకేతం ఇవ్వాలి. అకస్మాత్తుగా బ్రేకులు వేయకుండా మెల్లగా అప్లై చేయాలి అని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజల భద్రత అత్యంత ప్రాధాన్యమైందని, ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించి ఈ సూచనలను పాటిస్తే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని ఎస్పీ జానకి తెలిపారు.

# జడ్చర్లలో నామినేషన్ ప్రక్రియ పరిశీలనలో కాత్యాయని దేవి

## ఎన్నికల్లో పారదర్శకత, నియమ నిబంధనలు పాటించాలని సూచనలు

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, మంగళవారం




పరిశీలించారు. గంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు నిర్వహిస్తున్న నామినేషన్ స్వీకరణ ప్రక్రియను ఆమె సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నోటిఫికేషన్ ప్రకారం సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన నామినేషన్లను ఖచ్చితమైన విధానంలో స్వీకరించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను నమోదు చేసే విధానంపై అధికారులు, పోటీదారులకు పూర్తిగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల కోసం పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంక్ ఖాతా ద్వారా మాత్రమే ఖర్చులు నిర్వహించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. నామినేషన్ స్వీకరణ గడువులోపే సంబంధించిన పనులను పూర్తి చేయాలని, ఎన్నికలను పారదర్శకంగా మరియు నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని పరిశీలకురాలు సూచించారు.

# ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా జరగాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు కఠిన సూచనలు

## పోలీసు బందోబస్తు, శిక్షణ, పోస్టల్ బ్యాలెట్‌పై ప్రత్యేక దృష్టి

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ): గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.



గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు మరియు కీలక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఉపసర్పంచ్ ఎన్నికలు సహా మొత్తం ఎన్నికల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా జరగాలి" అని స్పష్టం చేశారు. నామినేషన్ల పరిశీలన, ఏకగ్రీవాల జాబితా మరియు ఇప్పటివరకు చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లపై పూర్తి నివేదికను వెంటనే పంపించాలని సూచించారు. అలాగే, ఎన్నికల విధులను నిర్వహించే సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలి. పోలింగ్ కేంద్రాలలో కఠిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలిఅని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విజయేందిర బోయి, సాధారణ ఎన్నికల పరిశీలకురాలు ఐఎఎస్ కాత్యాయని దేవి, ఎస్పీ డి. జానకి, జెడ్పీసీఈఓ వెంకట రెడ్డి, విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధమైన అధికార యంత్రాంగం

## పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీలో పారదర్శకతకు కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ ఈ నెల 11న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ల జారీ, వినియోగంపై విస్తృత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులకు ప్రత్యక్షంగా మరియు వెబెక్స్ ద్వారా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గండీడ్, నవాబ్‌పేట, రాజాపూర్, మోహమ్మదాబాద్, మహబూబ్‌నగర్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయని గుర్తు చేశారు. పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీ, నమోదు, స్వీకరణలో చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ప్రతి దశ అత్యంత జాగ్రత్తతో నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. రక్షణ దళాల్లో పనిచేస్తున్న సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్లు గురువారం సాయంత్రం లోపే పంపించాలని ఆదేశించారు. సర్వీస్ ఓటర్ల వివరాలను గ్రామ, వార్డు వారీగా వర్గీకరించి, వారి ప్రస్తుత చిరునామాలను సమన్వయంగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు, ప్రివెంటివ్ డిటెన్షన్ ఓటర్లకు



పోస్టల్ బ్యాలెట్లు జారీ చేయాలంటే ఫాం-14 తప్పనిసరిగా సమర్పించాలన్నారు. నమోదు చేసిన వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. డ్యూటీలో ఉన్న ఉద్యోగులకు సులభ ఓటింగ్ కోసం ప్రతి మండలంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఉప తహసీల్దారులకు సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్‌ని సంపూర్ణంగా అధ్యయనం చేసి సందేహాలను నివృత్తి చేసుకుని తప్పుల్లా పని చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యక్ష ఓటు వేయలేని వారి ఓటు హక్కు పరిరక్షణలో పోస్టల్ బ్యాలెట్ కీలకమని, ఈ ప్రక్రియను బాధ్యతగా నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వేణుగోపాల్, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, ఐదు మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగాలి

## పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్‌లు తుది రూపంలోకి : కలెక్టర్ ఆదేశాలు

## సమన్వయంతో పనిచేస్తేనే ఎన్నికల విజయం

## అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రవాణా సాఫీగా జరిగేలా ముందుగానే చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. ఇన్స్పెక్టర్లను ఆదేశిస్తూ, "పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది, రూట్




గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జోనల్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. "ప్రతి పోలింగ్ కేంద్రానికి రూట్ మ్యాప్‌లు సిద్ధం చేసి, సామగ్రి మరియు సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు మరియు ఎన్నికలకు సంబంధించిన ఇతర సామగ్రిని పంపిణీ కేంద్రాల్లో ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆమె ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు అదనపు బ్యాలెట్ బాక్స్‌లు కూడా వెంటనే సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల మార్గదర్శకాలను కఠినంగా పాటించాలని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, జోనల్ అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎన్నికల నిర్వహణలో అంతరాయం వస్తుంది. కాబట్టి ప్రతి దశలో అప్రమత్తంగా పని చేయాలి" అని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శివేంద్ర ప్రతాప్, జోనల్ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, నోడల్ అధికారి వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

# వ్యయ నియంత్రణతోనే నిష్పక్షపాత ఎన్నికలు

## అభ్యర్థుల ప్రచార ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారుల సూచనలు

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామ పంచాయతీ తొలి విడత





ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల వ్యయాలను నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శ్రీనివాస బాబు సూచించారు. నామినేషన్లు మరియు ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం రిటర్నింగ్ అధికారులు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం గురువారం అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గండీడ్, మహమ్మదాబాద్, మహబూబ్‌నగర్, నవాబ్‌పేట్, రాజాపూర్ మండలాల్లో జరిగిన ఈ సమావేశాల్లో ఎన్నికల వ్యయ నోడల్ అధికారి టైటస్ పాల్, ఎంపిడిఓ లు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు. అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణలో పాటించాల్సిన ముఖ్య మార్గదర్శకాలను అధికారులు వివరించారు. శిక్షణలో అభ్యర్థులకు క్రింది అంశాలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు:

ప్రచారానికి సంబంధించిన రోజువారీ ఖర్చులను రికార్డు పుస్తకంలో నమోదు చేయాలి.

ఎన్నికల కమిషన్ విడుదల చేసిన నోటిఫైడ్ రేట్ల ప్రకారం మాత్రమే లెక్కలు నమోదు చేయాలి. వాహనాలు, సభలు, పోస్టర్లు, ప్రచార సామగ్రికి సంబంధించి అనుమతులు తప్పనిసరి, బిల్లులు, వౌచర్లు, సంబంధించిన ఆధారాలను సంరక్షించాలి, ఎన్నికల కోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారానే అన్ని లావాదేవీలు జరగాలి. ప్రచార సమయంలో జరిగే మూడు దశల పరిశీలనలకు తప్పనిసరిగా హాజరు కావాలి. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల్లోపు ప్రతి అభ్యర్థి తన పూర్తి వ్యయ వివరాలను సంబంధిత ఎంపిడివో లకు సమర్పించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. సభలో అభ్యర్థులు అడిగిన ప్రశ్నలకు ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమగ్ర వివరణ ఇచ్చారు. అధికారులు సమన్వయంతో ఈ సమావేశాలను విజయవంతంగా నిర్వహించారు.

# కేర్ స్పెషలిస్ట్ ఎక్స్రే,ఈసీజీ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 04: గురువారం రోజున గద్వాల కేంద్రంలోని కేర్ స్పెషలిస్ట్ ఎక్స్రే,ఈసీజీ ల్యాబ్ ను ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.ల్యాబ్ గోపి కుటుంబ








సభ్యులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాసులు, కృష్ణ,దౌలు,నరహరి గౌడ్, నాయకులు తూం కృష్ణ రెడ్డి,గోవిందు,సాయి శ్యామ్ రెడ్డి,రిజ్వాన్ నాగులు యాదవ్ సుదర్శన్,మహేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో బీఆర్ఎస్ జోరు

## మూడు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం

## అధికారం లేకపోయినా బీఆర్ఎస్ కు పెరుగుతున్న ప్రజాభిమానం

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జడ్చర్ల నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మరోసారి తన జోరును చాటుకుంది. అధికారంలో లేకపోయినా ప్రజల అండతో మొదటి



విడతలో మూడు సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. రాజాపూర్ మండలం మోతుకులకుంట గ్రామంలో సభావత్ గీత, కల్లేపల్లి గ్రామంలో చందర్, నవాబుపేట మండలం పల్లెగడ్డ గ్రామంలో పోమాల్





బాలరాజు పోటీ లేకుండా సర్పంచ్ పదవికి ఎంపికయ్యారు. ఈ విధంగా ప్రజల ఆశీర్వాదంతో అభ్యర్థులు నిర్బంధ పోటీ లేకుండా గెలవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన పునాది, ప్రజల మనసుల్లో కలిగించిన నమ్మకం ఈ ఫలితాల్లో ప్రతిబింబించిందని స్థానిక నేతలు అభిప్రాయపడుతున్నారు. రెండో, మూడో విడతల్లో కూడా మరిన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఎగరనున్న అవకాశాలు ఉన్నాయని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు కార్యకర్తలు, స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# టెక్నాలజీతో చదువు %-% మహబూబ్‌నగర్ విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ

## పదో తరగతి భవిష్యత్‌కు బాటలు వేసే కీలక దశ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అభివృద్ధి చెందుతున్న మహబూబ్‌నగర్ నగరానికి విద్యే ప్రధాన శక్తి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్య అందించాలన్న లక్ష్యంతో రూపొందించిన క్యూ ఆర్ కోడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను గురువారం ఆయన పంపిణీ చేశారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని న్యూ టౌన్ ఉన్నత పాఠశాల, బేసిక్ ప్రాక్టీస్ హైస్కూల్, మాడ్రన్ హైస్కూల్‌లలో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులకు ఈ మెటీరియల్‌ను స్వయంగా ఎమ్మెల్యే అందజేశారు. గత రెండు



సంవత్సరాలుగా ఆయన స్వంత నిధులతో విద్యార్థులకు ఈ డిజిటల్ విద్యా సహాయాన్ని అందించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పదవ తరగతి సాధారణం కాదు... ఇది మీ గమ్యాన్ని నిర్ణయించే కీలక దశ. క్రమశిక్షణతో లక్ష్యాన్ని సెటప్ చేసుకుంటే విజయం తప్పదు" అని విద్యార్థులకు స్పష్టం చేశారు. టెక్నాలజీ ఆధారిత విద్య ఇప్పుడు పోటీ ప్రపంచంలో కీలకమైపోయిందని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సమాన అవకాశాలు పొందడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. "మహబూబ్‌నగర్ అభివృద్ధి చెందాలంటే మొదట మన పిల్లలు బలపడాలి%‰% ఆ బలం విద్య ద్వారానే వస్తుంది" అని ఎమ్మెల్యే సందేశమిచ్చారు. క్యూ ఆర్ కోడ్ మెటీరియల్స్‌ను పూర్తిగా




వినియోగించుకోవాలని కోరుతూ "విజయం కోసం లక్ష్యం స్పష్టంగా ఉంటే, దానిని చేరడానికి మార్గం స్వయంగా మీ ముందుకు వస్తుంది" అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య సంఘం ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుపై అధికారుల వివరణ



**ఎల్కతుర్తి డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గురువారం రైతు వేదికలో ఎన్నికల అధికారులు ఎంపీడీవో విజయ్ కుమార్ సీనియర్ ఆడిటర్ కృష్ణవేణి పంచాయతీరాజ్ జేఈ ఉమామహేశ్వరి రావు పర్యవేక్షణలో సర్పంచ్. వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు వివరాలను వివరించారు సర్పంచ్ అభ్యర్థులు రూ? 5 వేల నుండి రూ?1,50,000 వరకు వార్డు మెంబర్లు రూ?. 5000 నుండి రూ?. 30 వేల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపారు సందేహాలు ఉంటే సీనియర్ ఆడిటర్ కృష్ణవేణి (9963215075) నీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోటీ అభ్యర్థులు అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకోలేదు

## బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి



**ఆత్మకూరు, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకోలేదని బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. కొందరు కావాలనే బీజేపీ పార్టీ బిఆర్ఎస్‌తో పొత్తు కుదుర్చుకున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నాడు. గురువారం ఆత్మకూర్ మండలంలోని బిజెపి జిల్లా నాయకులకు మండల పదాధికారులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచి వార్డ్ మెంబర్ల స్థానాలకు పోటీ చేయాల్సిందిగా స్థానిక ఎన్నికల ఆత్మకూరు మండలం ఇన్చార్జి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ.. కొంతమంది నాయకులు బిజెపి బీఆర్ఎస్ పార్టీ మండలంలో అలయన్స్ అయిందని బూటకపు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ కి ప్రజలలో వస్తున్నటువంటి ఆదరణను చూసి తట్టుకోలేక అబద్దం ప్రచారం చేస్తున్నారు అలాంటి ప్రచారాన్ని మండలంలో ఎవరు నమ్మవద్దని కోరడం జరిగింది. మండలంలో అన్ని గ్రామాల్లో పోటీ చేయాల్సిందిగా జిల్లా నాయకులు మండల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని అన్నారు. పెంచికలపేట సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినటువంటి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుగొండ శాంత రవి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండల ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి టింగిల్ కారి సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, కొలగాని సుధాకర్, బోల్లికొండ వెంకటేశ్వర్లు, ఇలసరపు రత్నాకర్, అల్లి మహేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.1.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం 4వ డివిజన్ అక్షర కాలనీ, యాదవ నగర్ మరియు 9వ డివిజన్ గణేష్ నగర్‌లో సుమారు రూ.1.20 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైన్లు, పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక సమస్యలను పరిష్కరించినందుకు ప్రజలు ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అవసరమున్న ప్రతి డివిజన్‌లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. జిడబ్ల్యు ఎంసి పరిధిలో మరిన్ని సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలు అమల్లోకి వస్తున్నాయని తెలిపారు. వచ్చే నెలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రుద్ర మృత్యుంజయ హోమం



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) :** బీఆర్ఎస్ దీక్షా దివస్ కార్యక్రమాలలో భాగంగా హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం రుద్ర మహా మృత్యుంజయ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేద పండితుల మంత్రోచ్చరణలు చోటుచేసుకున్నాయి. కేసీఆర్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ హోమం నిర్వహించినట్లు వినయ్ భాస్కర్ తెలిపారు. దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమాల్లో ఇది 6వ రోజు కాగా, రేపు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, కార్పొరేటర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



**నడి కూడ డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) :** నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు చెరుకుపల్లి వెంకట రెడ్డి తల్లి సరోజన మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సరోజన పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బిజెపి బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి గెలిపిద్దాం

## డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**దామెర, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** బిజెపి బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి గెలిపిద్దామని, మన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని పరకాల నియోజకవర్గం కాంటెస్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తెలిపారు. పరకాల నియోజకవర్గం 3వ విడత సర్పంచ్ వార్డ్ మెంబర్లైన నామినేషన్ ప్రక్రియలో భాగంగా భారతీయ జనతా పార్టీ తరఫున పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం లాదళ్ల గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా పిట్టల రమేష్ ముదిరాజ్, పసరగొండ గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా కొట్టే శ్రీవాణి రమేష్ ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కాళీ ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమని, అందుకే పరకాల నియోజకవర్గం బిజెపి సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. గ్రామ వార్డు మెంబర్ స్థాయి నుండి జెడ్పీటీసీ వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను సక్రమంగా వినియోగించడం లేదని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ మాదిరిగానే అవినీతికి పాల్పడుతోందని, పారదర్శకత లేదని కాళీ ప్రసాద్ రావు విమర్శించారు. ప్రభుత్వంలో మంత్రుల మధ్య, నాయకుల మధ్య తీవ్రమైన అంతర్గత విభేదాలు ఉన్నాయని, ఇది పాలనపై ప్రభావం చూపుతోందని బిజెపి ఎత్తిచూపింది. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం



బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, వీటిపై ప్రత్యక్ష పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని బిజెపి సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు, నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్ సీనియర్ నాయకులు మంద ఐలయ్య మాజీ సర్పంచ్ మంద రమేష్ జిల్లా కార్యదర్శి కూతురు రాజు బూత్ అధ్యక్షులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ పరిశీలకులు, కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్




**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల మాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమక్షంలో గురువారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండ మైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని వరంగల్, నర్సంపేట రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బంది ని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 317 గ్రామ పంచాయతీల సర్పంచ్, 2754 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, తదితరులు పాల్గొన్నారు.




# సిఎస్ఐ స్కూల్ పూర్వ వైభవానికి ముందడుగు





**పరకాల, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) :** సిఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఏర్పాటైన ఆడహాక్ కమిటీ ప్రతినిధులు బుధవారం సిఎస్ఐ కరీంనగర్ డయాసిస్ పెద్దలతో సమావేశమయ్యారు. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, తెలుగు మీడియాన్ని ఇంగ్లీష్ మీడియంగా మార్పు, నిధుల సేకరణ కోసం బ్యాంక్ జాయింట్ అకౌంట్ అనుమతిపై చర్చించారు. పూర్వ విద్యార్థులు పాఠశాల పునర్వైభవం కోసం ముందుకు రావడం అభినందనీయమని డయాసిస్ పెద్దలు పేర్కొన్నారు. నాలుగు రోజుల్లో బ్యాంక్ అకౌంట్‌కి అనుమతి, ఇంగ్లీష్ మీడియం కోసం విద్యాశాఖకు లేఖ పంపనున్నట్లు హామీ ఇచ్చారు. విజన్-2028 కింద విద్యార్థుల సంఖ్య పెంపు, బడిబాటలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యాన్ని కూడా ప్రోత్సహించారు. ఈ సమావేశంలో చైర్మన్ ప్రేతేష్ బాబు కురియన్, కమిటీ నాయకులు కాజీపేట రవీందర్, చోల్లేటి సునేందర్, బి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడిన దామెర కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**దామెర, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అన్యాయం జరిగిందని మాదాసు జితేందర్ (గ్రామ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇందిరమ్మ కమిటీ మెంబర్), రామంచి నిరంజన్ ((గ్రామ కోశాధికారి), ఒజ్జల రాజు ((గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి), అంబటి శ్రీకాంత్ (సోషల్ మీడియా), ఆకునూరి రాజు, అన్నబోయిన రాములు, అమ్ముల అశోక్, బత్తుల రవి, గోడిశాల సంబరాజు, కసోఒజ్జల రమణ, అన్నబోయిన సునీల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ. పార్టీనీ ప్రజలకు తీసుకపోయి. పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన సీనియర్లను కాకుండా పార్టీ మారి కొత్తగా వచ్చిన వాళ్లకు సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యే వైఖరి నచ్చక మేము అంత శాశ్వతంగా పార్టీకి రిజైన్ చేస్తున్నామని ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే పెద్ద భోగస్ పార్టీ

- మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి.
- బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను గద్దె దించాలి
- తులం బంగారం ఎక్కడ బాయే
- రైతుబంధు ఎక్కడ బాయే
- మహిళలను 2,500 రూపాయలు ఇస్తానని మోసం చేసింది కాంగ్రెస్
- 360 హామీలు ఏమైనా అమలయ్యాయ ప్రశ్నించండి
- 4వేల రూపాయల పింఛన్ ఏమైంది.
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి డిసెంబర్ 4 ప్రజాజ్యోతి :** బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నీ ఎన్నికలలో గద్దె దించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని బందన పెల్లి, ఏకే తండా కొండాపురం, గట్టికల్, సన్నూరు, వెంకటేశ్వర పల్లి, జయరామ్ తండా, దుబ్బ తండ, పన్యా నాయక్ తండ, వాంకుడోత్ తండా, జయరాం తండా కే ఎర్రకుంట తండా, జింకు రామ్ తండా, తిట్టే కుంట తండా, జతురం తండా గ్రామాలలో ఆయన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. మండల ప్రజలు అడుగడుగునా స్వాగతం తెలుపుతూ నీరాజనాలు అర్పించారు. ఆట పాటలతో అడుగడుగునా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని వీడి కార్యకర్తలు టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ మీ గ్రామాలలో సర్పంచి వార్డు సభ్యులను గెలిపిస్తే దయాకర్ రావు గెలిచినట్లేనని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పాలనను అండగట్టుకు టిఆర్ఎస్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలని కోరారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, అసఫ్ భాష, గూగులోత ఆ క్రీ, వసుంధర్, చిన్నాల వనజ, గూగులోతు రమేష్, చిర్ర శ్రీదేవి, శ్రీదేవి, గద్దల రామచంద్రు, చిన్నపాక రజిత, ఆయాగ్రామాల కార్యకర్తలు ప్రజలు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా జడ్జిని కలిసిన జిల్లా ఎస్పీ కేకాన్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారిక మర్యాదపూర్వక సమావేశాల భాగంగా ములుగు జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్ విపి సూర్య చంద్రకళను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో జిల్లా న్యాయ వ్యవస్థ, పోలీస్ శాఖల మధ్య సమన్వయం, కేసుల త్వరిత గతిన పరిష్కారానికి అవసరమైన సహకారం వంటి అంశాలపై పరస్పరంగా చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంలో పరస్పర సహకారం కొనసాగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. సెషన్స్ జిల్లా జడ్జి సూర్య చంద్రకళ, కొత్త ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ కు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవ్యవస్థ పోలీస్ వ్యవస్థల మధ్య సమన్వయం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహద పడుతుందని తెలిపారు.

# పంచాయితీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు





**వర్ధన్నపేట డిసెంబర్ 4, ప్రజాజ్యోతి :** పంచాయతీ ఎన్నికల ప్రచారం సందర్భంగా మండల పరిధిలోని కడారి గూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, కొండేటి శ్రీధర్‌లు ప్రచారంలో పాల్గొని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుందూరు లలిత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. లలిత మహేందర్ రెడ్డి సర్పంచ్ గెలవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ద్వారా అధిక నిధులను తీసుకోకు వచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతారని గ్రామపంచాయ తీలకు అత్యధికంగా నిధులు ఇస్తున్నది కేంద్రమే కాబట్టి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఉంది కాబట్టి లలిత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను మోసం చేసిందని ఇప్పటికైనా ప్రజలు దాన్ని గమనించి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక నిద్రపోతుందని అందుకే వాళ్ళ కళ్ళు తెరిపించడానికి సమస్యలపై పోరాడుతున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ముఖ్యంగా కడారి గూడెం గ్రామంలోని దేవాదుల నీటి కోసం అనునిత్యం రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతున్న లలితా మహేందర్ రెడ్డి గారిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఎన్నికల ఇన్చార్జి జలగం రంజిత్, జిల్లా కార్యదర్శి జడ సతీష్, మాజీ మండల అధ్యక్షులు ఎన్నికల మండల కన్వీనర్ రాయపురం కుమారస్వామి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, వార్డు మెంబర్ అభ్యర్థులు కన్జర్ల స్రవంతి, కన్జర్ల లక్ష్మి, పింగళి లావణ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటుతో ఆశీర్వదించండి

### మాట తప్పను.. అభివృద్ధి చేయకుండా ఉండను

**తుంగతుర్తి, డిసెంబర్ 4,(ప్రజా జ్యోతి):** తండా అభివృద్ధికి ఓటు వేసి గెలిపిస్తే సేవతో నిలుస్తానని దేవుని గుట్ట తండా బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోతు రమ



ఈరోజి ఓటర్లను కోరారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... తండా ప్రజలు ఈసారి మార్పు కంటే పరిణామం కావాలి అనే భావనతో తనకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఈ తండా ను ఎంతో అభివృద్ధి చేశారని, ఈసారి తనను సర్పంచిగా గెలిపిస్తే మిగిలిన మౌలిక సదుపాయాల కోసం ప్రాధాన్యమిస్తూ తండాను అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# తండా అభివృద్ధే లక్ష్యంశౌ% సర్పంచ్ గా గెలిపిస్తే సేవతో నిలుస్తా!

### దేవుని గుట్ట తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోతు స్వాతి భాస్కర్

**తుంగతుర్తి, డిసెంబర్ 4,(ప్రజా జ్యోతి):** తండా ప్రజల అభివృద్ధే నా లక్ష్యం గా తాను సర్పంచ్ చేయ గెలిస్తే పరిపాలన కొనసాగిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు



స్వాతి భాస్కర్ అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... తండా ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా పదవి గెలిపించాలని కోరారు. తండాలో రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ పెద్దలు, యువతతో సామాజిక సేవ చేస్తూ ప్రజల్లో మంచి పేరును సంపాదించుకున్నట్లు తెలిపారు.మీ ఆశీస్సులు, మీ ఓటు నాకొక బాధ్యత,రాజకీయ హోదా కోసం కాదుశౌ% తండా అభివృద్ధి కోసం ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు.నన్ను గెలిపిస్తే సేవతో, పారదర్శక పాలనతో తండాకు కొత్త రూపు తీసుకొస్తా” అని తెలిపారు.ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేసి ఓటర్లు ఆశీర్వదించమని కోరారు.

# సేవకుడిగా వస్తున్నానుశౌ% గెలిపించి ఆశీర్వదించండి

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తప్పట్ల శంకర్

**తుంగతుర్తి, డిసెంబర్ 4,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని వెంపటి గ్రామ కాంగ్రెస్ పార్టీ



సర్పంచ్ అభ్యర్థి తప్పట్ల శంకర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పేదల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు.నేను నాయకుడిగా కాదుశౌ% ఈ గ్రామానికి సేవ చేయాలనే సేవకుడిగా మీ ముందుకు వస్తున్నాను,అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వండి అని పిలుపునిచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల మద్దతుతో తన విజయం ఖాయమని, గెలిపించి సేవ చేసే అవకాశం ఇవ్వాలని శంకర్ కోరారు.

# ఎమ్మెల్యే సహకారంతో తండాను అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆంగోతు రవీందర్ నాయక్

**తుంగతుర్తి, డిసెంబర్ 4,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా తనను గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి తండాలో



అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తానని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆంగోతు రవీందర్ నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తండాలో ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందన్నారు. తండాకు సేవ చేయాలనే లక్ష్యంతో సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానని, అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వండి అని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల మద్దతుతో తన విజయం ఖాయమని, గెలిపించి సేవ చేసే అవకాశం ఇవ్వాలని రవీందర్ నాయక్ కోరారు.

# ఎన్నికల నియామావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు: డీఎస్పీ హెచ్చరిక

### మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అభ్యర్థులకు అవగాహన.. సూచనలు చేసిన అధికారులు



**తుంగతుర్తి, డిసెంబర్ 4,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు, కార్యకర్తలు, రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని డీఎస్పీ ప్రసన్న కుమార్ హెచ్చరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా విధానాలు) పై అభ్యర్థులు, ప్రతినిధులకు అవగాహన కల్పిస్తూ గురువారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...ఎన్నికల ప్రచారం, ర్యాలీలు, పోస్టర్లు, డబ్బు పంపిణీ, మద్యం సరఫరా వంటి చర్యలు ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులను బెదిరించడం, ఓటర్లను ప్రభావితం చేసే ప్రలోభాలు, రాత్రి వేళల్లో అనధికారిక సమావేశాలు నిర్వహించడం వంటి చర్యలు తీవ్ర



నేరాలుగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ప్రచార సమయంలో అనుమతుల మేరకే మైక్ సెట్లు, వాహనాలు ఉపయోగించాలని, తెలిపారు. ప్రజలు కూడా ఎన్నికల ప్రక్రియలో బాధ్యతతో పాల్గొని ఎలాంటి అక్రమాలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు.ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఎలాంటి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమన్నారు.చట్టం ముందు అందరూ సమానం అని డీఎస్పీ స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో కూడా ఉద్రిక్తత కలిగించే పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు. అర్థులందరూ నిబంధనలు పాటించి ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు,ఎన్నికల వ్యయ సహాయ పరిశీలన అధికారి ఇందిర,తహసీల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, గ్రామ కార్యదర్శులు, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు


### సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం: దాయం ఝాన్సీ రాజిరెడ్డి





**తుంగతుర్తి, డిసెంబర్ 4,(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తప్పెట్ల శంకర్ కు మద్దతుగా ప్రచారం చేస్తూ మీడియాతో మాట్లాడారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సూచనల మేరకు వెంపటి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తప్పట్ల శంకర్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాజకీయ ప్రవేశానికి గ్రామస్థాయి ఎన్నికలు పునాది అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ లు సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉ న్నారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో ఒక రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, విద్యా వంతుడైన తప్పట్ల శంకర్ కు ఓట్లు వేసి గెలిపించుకుంటే గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు గ్రామ నాయకులు కార్యకర్తలు సమయం సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# వరి కొయ్యాలను తగలబెట్టొద్దు: ఏవో శివ



**నాంపల్లి,డిసెంబర్,04(ప్రజా జ్యోతి):** రైతులు వరి, పత్తి పంటలు కోసిన తర్వాత పంట వ్యర్థాలను రైతులు పొలాల్లోనే కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యానికి దారితీస్తుందని మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. గురువారం నాంపల్లి లో ఆయన మాట్లాడుతూ పంట వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బనశాతం తగ్గుతుంది. ఈ విధంగా చేయడం వల్ల కొంత కాలనీకి భూమి నిస్సారంగా మారుతుంది. భూతాపం వల్ల కరవు పరిస్థితులు తలెత్తుతున్నాయి. వాతావరణంలో కార్బన ఉద్గారాలు పెరిగి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి.

**పంట వ్యర్థాలను ఇలా చేయండి..**

డీకంపోజర్ సాయంతో పంట వ్యర్థాలు కుళ్లిపోయేలా చేయొచ్చు,పంట కోత కోసిన తర్వాత వ్యర్థాలను భూమిలో కలియదున్నేయాలి.ఇలా చేయడం వల్ల అవి కుళ్లి భూమి మరింత సారవంతం అవుతుంది. పంట వ్యర్థాలు పున: వినియోగిస్తే బహుళ ప్రయోజనాలున్నాయి.నేలను సారవంతంగా చేసుకోవచ్చు. వాటి నుంచి భాస్వరం, నత్రజనీ లను సహజంగా అందివ్వవచ్చని రైతులకు ఆయన సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి**

**పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి వారికి భవిష్యత్ లో సముచిత స్థానం**

**బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న యువకులు**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో డిండి మండలం రహమంతాపురం గ్రామానికి చెందిన 20మంది యువకులు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్ లో సముచిత స్థానం ఉంటుంది అని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉ ంటా అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ రావు, వెంకట్ తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా

**ఆలేరు డిసెంబర్ 4 ప్రజాజ్యోతి** గ్రామ సమస్యలపై పోరాడేందుకే సర్పంచ్ గా మీ ముందుకు వస్తున్నానని అందుకు గ్రామంలో ఎలాంటి హామీలు ఇచ్చినప్పటికీ వాటిని నెరవేర్చడమే లక్ష్యంగా ఎంచుకొని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కొల్లూరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగరాజు మాధవి



రామకృష్ణ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు గ్రామంలో నిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ వారి సమస్యలను తీర్చుతూ గత నాలుగు సంవత్సరాల నుండి అభివృద్ధికి కృషి చేస్తూ ఉన్నానని అందుకు ఆశీర్వదించి ఒకసారి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపి రెడ్డి, మధు, శ్రీనివాస్ రెడ్డి, రాజ నరసింహ, సురేష్, శ్రీనివాస్ ,పద్మ ,సావిత్రి ,రాజు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం


**ఆలేరు డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)** స్థానిక ఎన్నికలలో సర్పంచిగా గెలిపించినట్లయితే గ్రామాన్ని




అభివృద్ధి పథంలో నడిపిస్తానని పటేల్ గూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గ్యార కుమారస్వామి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఓటు వేయాలని కోరారు. ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పిక్క శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జాంగిర్, సుంకరి విక్రమ్, రమేష్ ,ప్రకాష్ రెడ్డి ,శ్రీనివాస్, సంపత్ ,ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ఘనంగా గెల్ల ఇవాన్ కృష్ణ జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్,డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి):** కోదాడ మండలం నల్లబండ గూడెం గ్రామం సాయి మందిరంలో ఘనంగా గెల్ల ఇవాన్ కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి





మందిరంలో దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . నల్లబండగూడెం గ్రామానికి చెందిన గంద్ర సీతారాం రెడ్డి రాజేశ్వరి దంపతులు, వారి కుమారులు వినోద్ కుమార్ ఆకాంక్ష, కృష్ణ చైతన్య దివ్య కుటుంబ సభ్యులు గెల్లా ఇవాన్ కృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా అయ్యప్ప స్వాములకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరపు లక్ష్మణరావు, రవి,శరభయ్య ఆదినారాయణ, రంగారావు, సాయి శర్మ, పూర్ణబంధుమిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన

**ఆలేరు డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను



పురస్కరించుకొని ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచులు మరియు వార్డు సభ్యులకు ఎన్నికల వ్యాయముల ఖాతా నిర్వాణ ప్రవర్తన నియమాలు గురించి రాష్ట్ర ఎన్నికల వ్యాయా పరిశీలకులు శ్రీనివాస్ గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల వ్యాయా పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీ ఓ అనురాధ దేవి, ఆలేరు ఎస్సైహెచ్ఓ యలాద్రి , పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా: బాలగోని రాజా గౌడ్

- గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చేస్తా
- విద్యార్థుల కొరకు గ్రంథాలయ ఏర్పాటు
- చెరువు పునర్ధరణ పనులు చేపట్టి విద్యుత్ దీపాలు తెప్పిస్తా
- స్మశాన వాటికకు రోడ్డు ఏర్పాటు



**భిక్కనూరు,డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని అతిపెద్ద గ్రామమైన పెద్దమల్లారెడ్డి గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి బాలగోని రాజాగౌడ్ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో విత్తనాల పంపిణీ చేస్తూ దాన్యం సేకరణ పనులలో కూడా చురుకుగా చేపట్టి రైతుల మన్ననలు పొందారు. పంట పరిహారాన్ని సకాలంలో పడే విధంగా చొరవ తీసుకొని రైతులకు ఏ ఇబ్బంది రాకుండా చూసి రైతును అభివృద్ధి దిశగా నడిపాడు. అదే విధంగా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కత్తెర గుర్తుతో ప్రజల ఆశీర్వాదానికై ఎన్నికల్లో పోటీ చేస్తున్ననన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, గ్రంథాలయ నిర్మాణం చేపట్టి విద్యార్థులకు చేయూతనిస్తానన్నారు. చెరువును పునరుద్ధరించి విద్యుత్ దీపాలు పెట్టిస్తానని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి, మంచినీటి కొరత రాకుండా చూస్తానని, రోడ్డు నిర్మాణ పనులు చేపడతానని, స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు మార్గాన్ని మరమ్మతులు చేయిస్తానని, తాను పుట్టిన గ్రామంలో గ్రామ సేవ చేసి కన్న ఊరు రుణాన్ని తీర్చుకునే అవకాశం కల్పించాలని, గ్రామస్తుల దీవెనలతో విజయాన్ని సొంతం చేసుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశాడు.

# సాంబపూర్ గ్రామ సర్పంచిగా గెలిపించండి

## అభివృద్ధితో చూపిస్తా: జరుపుల నాగాబాయి



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలంలోని సాంబపూర్ గ్రామం గత 40 సంవత్సరాలుగా బైరాపూర్ గ్రామపంచాయతీకి 'అటాచ్డ్ విలేజ్'గా కొనసాగింది. గత ప్రభుత్వంలో తండాలను గుర్తించి కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడంతో సాంబపూర్‌కు స్వతంత్ర గ్రామపంచాయతీ హక్కు లభించింది. చిన్నతాండాగా, కేవలం 240 ఓట్లు మాత్రమే ఉన్నా, ఇక్కడ ఎక్కువగా పేద, వెనుకబడిన వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, బీఈడీ చదివిన జరుపుల నాగాబాయి, స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్ పదవికి ముందుకొచ్చారు. చదువు, సౌకర్యాలు పక్కన పెట్టి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఆమె సాగుతున్న విధానాన్ని ప్రజలు అభినందిస్తున్నారు. అయితే, ఒక మహిళగా ౧ అదికూడా ఆడపడుచుగా ౧ రాజకీయ రంగంలో అడుగుపెట్టిన నాగాబాయిని ప్రతిఘటనలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆమె ప్రతి అడుగులోనూ ఇబ్బందులు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, "నేను అబల కాదు%ౌ% లక్ష్యం ఉన్న నాయకురాలిని" అని ధైర్యంగా ప్రకటిస్తూ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. నాగాబాయి పోరులో నిలవడంతో ప్రతిపక్ష శిబిరాల్లో టెన్షన్ పెరిగింది. ఆమె ప్రజాదరణ ప్రతి రోజూ పెరుగుతుండటాన్ని తట్టుకోలేక కొందరు పార్టీ నాయకులు విందులు, డబ్బు, మద్యం ఆశలు చూపిస్తూ గుర్తుపెట్టకుండా ఆమెను ఓడించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అయినా, జరుకుల నాగాబాయి ఎక్కడా వెనకడుగు వేయకుండా తాగునీటి సమస్యలు, రోడ్లు, విద్యుత్ లోపాలు వంటి ప్రజా సమస్యలను ఇంటింటికీ వెళ్లి తెలుసుకుంటూ పరిష్కారాలు చూపాలని హామీ ఇస్తున్నారు. ఆమెకు భర్త అండగా నిలవడం, గ్రామస్తుల మద్దతు రోజురోజుకు పెరుగుతున్న తీరు ఆమె ప్రచారానికి మరింత బలం ఇస్తోంది. "సాంబపూర్‌ను మోడల్ గ్రామంగా నిలబెట్టడం నా లక్ష్యం. అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా" అంటూ నాగాబాయి ప్రజల్లో ఆశలను నింపుతున్నారు. సాంబపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఆమె పోటీ ఇప్పుడు అన్ని వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఎన్నికల వేళ సిరికొండలో భద్రతా కట్టుదిట్టం

- ఏసిపి రాజా వెంకటరెడ్డి పర్యటనతో మండలంలో ఎన్నికల తయారీకి గట్టి మెరుగు







**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 20 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, సిరికొండ మండలంలో న్యాయంగా, శాంతియుతంగా పోలింగ్ జరగాలనే లక్ష్యంతో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి గురువారం సిరికొండ మండలాన్ని విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల వాతావరణాన్ని సమీక్షించడమే కాకుండా, ఎలాంటి రాజకీయ ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

**పోలీస్ స్టేషన్‌లో కీలక సమావేశం - కఠిన సూచనలు**

సిరికొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసిపి రాజా వెంకటరెడ్డి, స్టేషన్‌లోని మొత్తం సిబ్బందితో సమావేశమై, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిఘా వ్యవస్థను మరింత కఠినతరం చేయాలని ఆదేశించారు. సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను ఖచ్చితంగా గుర్తించి ప్రత్యేక బలగాలను మోహరించాలి. గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులపై ముందస్తు బైండోవర్ చర్యలు తీసుకోవాలి. బీట్ వ్యవస్థను బలోపేతం చేసి, రాత్రి%-%పగలు పెట్రోలింగ్‌ను మరింత క్రమబద్ధీకరించాలి. ఎన్నికల ప్రచారం సమయంలో చట్ట ఉల్లంఘనలు, మద్యం సరఫరాలు, అక్రమ నగదు ప్రవాహంపై ప్రత్యేక నిఘా పెట్టాలి. పోలింగ్ రోజు వేళల్లో అదనపు సిబ్బందిని మోహరించేందుకు సిద్ధంగా ఉండాలి. ఎన్నికల డ్యూటీల్లో సిబ్బంది నిష్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించాలని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు.

**గడ్కోలు - సిరికొండ మార్గంలో క్షేత్రస్థాయి పర్యటన**

స్టేషన్‌లో సమీక్ష అనంతరం ఏసిపి రాజా వెంకటరెడ్డి గడ్కోల్, సిరికొండ, మార్గంలో పోలింగ్ స్టేషన్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణాలు, చుట్టుపక్కల పరిస్థితులు, రూట్ మ్యాప్స్, పోలీసుల కవరేజీలపై అధికారులుతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, నీటి సదుపాయాలు, లైన్ల ఏర్పాట్లు వంటి ఎన్నికల కమిషన్ తీసుకోవాల్సిన చర్యల వివరాలపై కూడా ఆయన సూచనలు జారీ చేశారు.

**సమస్యాత్మక పంచాయతీల వివరాలు సేకరణ**

కొన్ని గ్రామాల్లో గత ఎన్నికల్లో ఉద్రిక్తతలు, వివాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో, ఏసిపి రాజా వెంకటరెడ్డి మండలంలోని సమస్యాత్మక గ్రామ పంచాయతీల వివరాలను స్థానిక అధికారుల నుంచి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఏ చిన్న ఉద్రిక్తత తలెత్తకుండా ముందస్తుగా అదనపు బందోబస్తు మోహరించాలని నిర్ణయించారు.

**గ్రామ పెద్దలు - స్థానిక ప్రజా ప్రతినిధులకు స్పష్టమైన హితబోధ**

ఏసిపి వివిధ గ్రామాల పెద్దలు, స్థానిక నాయకులను కలుసుకుని, శాంతియుతంగా ప్రచారం కొనసాగించాలని, పార్టీ అనుచరులు పరస్పరం గౌరవం పాటించాలని, ఎన్నికల వేళలో యువతను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఏవీ చేయవద్దని, హితబోధ చేశారు. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ప్రశాంతంగా ఉండేలా గ్రామ పెద్దలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల సిద్ధతపై పూర్తి స్థాయి రివ్యూ పోలింగ్ కేంద్రాల వద్ద సిసిటీవీ కెమెరాల అమరిక, రూట్ బ్యారికేడ్లు, నిఘా పాయింట్లు, సంఖ్య వంటి అంశాల వివరాలు తెలుసుకుని నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. అవసరమైతే అదనపు ఫోర్సులను కూడా మోహరించేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఈ పర్యటనలో ధర్పల్లి సీఐ బి. బిక్షపతి, సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ, స్టేషన్ సిబ్బంది, బీట్ కానిస్టేబుళ్లు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల భద్రత చర్యలపై రాష్ట్ర డీజీపీ సమీక్ష

- ఉమ్మడి జిల్లా అధికారులతో కీలక సమావేశం
- శాంతియుత మరియు పారదర్శక గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తి సిద్ధం








**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 4. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చేసిన సంధర్భంగా జిల్లా ఎస్పీ మరియు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మరియు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ల ద్వారా ఎన్నికల సంసిద్ధతను తెలియజేశారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేక భద్రతా ప్రణాళికలు, బౌండోవర్ చర్యలు, చెక్‌పోస్టులు, ఎన్ఫోర్స్మెంట్ బృందాల పనితీరు, స్వాధీనపు వివరాలు, పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు మొబైల్ టీమ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. జిల్లా పరిధిలోని డీఎస్పీలను డీజీపీ స్వయంగా మాట్లాడి వారి పరిధిలోని భద్రతా ఏర్పాట్లు, సమస్యలు మరియు ఫోర్స్ వినియోగంపై ప్రత్యక్ష వివరాలు సేకరించారు.రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, మాట్లాడుతూ,ఎన్నికల సమయం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకం అని ముఖ్యంగా స్తానిక సంస్థల ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని అధికారులకు తెలియజేశారు. జిల్లాలోని సున్నితమైన పోలింగ్ కేంద్రాల గ్రామాల వివరాలను అడిగి అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు లేదా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే కార్యకలాపాలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల అనంతరం ఆదేరోజు విజయోత్సవ ర్యాలీలయందు వివాదములు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఎవరు ర్యాలీలు తీయరాదని తెలిపారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ ఉన్నందున ముదస్తు అనుమతులు తప్పనిసరి అని సూచించారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కామారెడ్డి జిల్లాలో ఎన్నికల సందర్భంలో బైండోవర్ చేసిన వ్యక్తులలో ఐదుగురు ప్రవర్తన నిబంధనలను ఉల్లంఘించగా, వారి పూచికత్తుగా చూపిన డబ్బులపై జరిమానా విధించబడింది. బైండోవర్ పేపర్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఎవరైనా బైండోవర్ సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానా విధించబడతుందని స్పష్టంగా తెలిపారు. అలాగే, ఈ నియమాలను మళ్లీ ఉల్లంఘించిన వ్యక్తులపై చట్టపరమైన తగు చర్యలు కూడా తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, రక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం అని డీజీపీ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి నిజామాబాద్ అదనపు కమీషనర్ బస్వారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఉమ్మడి జిల్లాల డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్‌లో బీసీలకు 51.6 శాతం రిజర్వేషన్లు

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**నిజామాబాద్ రూరల్: డిశంబర్, 4 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 51.6 శాతం రిజర్వేషన్లు కల్పించామని ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నాన్ షెడ్యూల్ 126 గ్రామపంచాయతీలు ఉన్నాయని, వాటిలోని 64 జనరల్ స్థానాల్లో 32 సీట్లు బీసీలకు కేటాయించామని తెలిపారు. బీసీల రిజర్వేషన్లను 51.6 శాతం వరకూ పెంచి సామాజిక న్యాయాన్ని అమలు చేశామని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. బీజేపీ%-%బీఆర్ఎస్ కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నాయని విమర్శించారు. బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై రాజకీయ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేసేదేమిటో ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఏకగ్రీవ జీపీలకు ప్రోత్సాహకం**

నియోజకవర్గంలో ఏకగ్రీవమైన మేజర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధుల నుంచి రూ.20 లక్షలు, మైనర్ జీపీలకు రూ.10 లక్షల ప్రోత్సాహకం ఇస్తామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ తరఫున ఇప్పటికే ఏకగ్రీవ జీపీలకు రూ.10 లక్షలు ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పటివరకు 33 జీపీలు ఏకగ్రీవమయ్యాయని, మరో రెండు రోజుల్లో మరికొన్ని ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతావత్ యాదగిరి, మునిపల్లి సాయిరెడ్డి, బాగారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే నా లక్ష్యం

సర్పంచ్ అభ్యర్థి సుబ్బారావు

**సదాశివనగర్ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)** గ్రామ అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుని పద్మాజీవాడి సర్పంచ్ అభ్యర్థిగా సుబ్బారావు ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామ ప్రజలతో ఇంటింటా పర్యటిస్తూ కత్తెర గుర్తుపై ఓటు వేసి



గెలిపించాలని ఓటర్లని కోరారు. సర్పంచి అభ్యర్థి సుబ్బారావు మాట్లాడుతూ.. పద్మాజీ వాడిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా మనసులో ఉన్న ఏకైక లక్ష్యం. పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి లైట్లు వంటి ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తా ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని యువత, మహిళా సంఘాలు, వృద్ధులు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరిస్తానన్నారు. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు

### హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సహకారంతో

## శుక్రవారం రోజున రక్తదాన శిబిరం

- రక్తదానానికి యువకులు ముందుకు రావాలి

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 4. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల




వరకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొనాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యత భాగంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు క్లస్టర్ హెడ్ రూపేష్,కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ నరేష్ గౌడ్,సామల ప్రకాష్ ను పాల్గొనడం జరిగింది

## సజ్జనాయక్ తండా సర్పంచిగా బానోత్ ప్రకాశ



**సదాశివనగర్, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం సజ్జానాయక్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా బానోత్ ప్రకాష్, ఉప సర్పంచ్ గా రాథోడ్ దీప్తి, వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. తాండ లోని అన్ని వర్గాల నాయకులు అభిప్రాయ భేదాలను పక్కనబెట్టి గ్రామాభివృద్ధి కోసం ఒకే అభ్యర్థికి మద్దతు తెలపడంతో ప్రకాశ్ ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ప్రకటించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు ఏకగ్రీవానికి సహకరించగా, అభివృద్ధే లక్ష్యమని కొత్త సర్పంచ్ ప్రకటించారు. తాగునీరు, రోడ్లు, లైటింగ్, పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాయకులు, గ్రామ ప్రజలు ప్రకాశ్‌ను అభినందించారు.

## సమస్య పరిష్కరించకపోతే ఓట్లు అడగకండి: మాదిగ సంఘ సభ్యుల హెచ్చరిక



**రాజంపేట డిసెంబరు 4 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామంలో మాదిగ కులానికి చెందిన ప్రజలను సామాజిక కార్యక్రమాల నుండి దూరంగా ఉంచుతున్న వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గత కొంతకాలంగా డప్పు కొట్టే హక్కుపై కూడా ఆంక్షలు విధిస్తున్నారని మాదిగ సభ్యులు ఆరోపిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి చేసిన తప్పుకు మొత్తం కులాన్ని అన్యాయంగా తప్పుపట్టడం అసహ్యం అని వారు పేర్కొన్నారు. పలుమార్లు గ్రామ పెద్దలు, కుల సంఘాల నేతలను కలిసి సమస్య వివరించినా ఎలాంటి స్పందన రాలేదని సభ్యులు విమర్శించారు. సమాజంలో ఎదుగుతున్న వేళ తమను వెనక్కు నెట్టే కుట్ర జరుగుతోందని బాధగారు తెలిపారు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులకు మాదిగ సంఘం స్పష్టమైన సందేశం ఇచ్చింది. "మా సమస్యను వెంటనే పరిష్కరించాలి. మా డప్పులు మోగాలి. గ్రామంలో సమాన అవకాశాలు కల్పించాలి. లేదంటే మా దగ్గరకు ఓట్లు అడుగుతూ రాకండి" అని హెచ్చరించింది. గ్రామ ఐక్యత కోసం తాము ఎల్లప్పుడూ సహాయం, సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, అన్యాయాన్ని మాత్రం భరించబోమని మాదిగ సభ్యులు స్పష్టం చేశారు. తమను గ్రామ జీవనంలో భాగస్వామ్యంగా ఆమోదించాలని సమాజం కోరింది.

## కమ్మర్‌పల్లి పోలింగ్ క్లస్టర్ పరిశీలన



**కమ్మర్‌పల్లి డిసెంబర్ 4,ప్రజా జ్యోతి.** మూడవ విడిత పంచాయతీ ఎన్నిక లో భాగంగా గురువారం రోజున కమ్మర్ పల్లి ఎన్నిక ల పోలింగ్ క్లస్టర్ ను ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ పర్సలించారు. నామినేషన్ ప్రక్రియ ను రిటర్నిగ్ అధికారులను అడిగి తెలుకున్నారు. అయన వెంట సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్, వార్డు సభ్యుల
# పదవులు వేలం వేస్తే చట్టరీత్య క్రిమినల్ కేసులు

– పోటీ చేసే అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురిచేసిన కఠిన శిక్ష

– ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి – జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్






**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్4** గురువారం కౌడిపల్లి మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మూడవ నామినేషన్ రేపు పూర్తవుతుందన్నారు. అధికార్లు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్ స్వీకరించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అర్హత గల అన్ని పత్రాలు సమర్పించాలన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులకు కుల సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అభ్యర్థులందరూ నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలని ఎన్నికల ఖర్చులన్నీ నూతన బ్యాంక్ అకౌంట్ తోనే లావాదేవీలు జరగాలన్నారు . సర్పంచు,వార్డు పదవులకు లాంటి వేలం పాటలు పెట్టరాదు అన్నారు. పోటీచేసిన అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలో తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ తహసిల్దార్ కృష్ణ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ సర్పంచ్ బరిలో
# మాజీ కార్పొరేటర్ నజ్మా సుల్తానా



**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 4** వెల్దుర్తి మండల కేంద్రానికి సమీపంలోని బస్ బస్వాపూర్ గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. హైదరాబాద్ కార్వాన్ నియోజకవర్గం ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ సతీమణి నజ్మా సుల్తానా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామ ప్రజల్లో చర్చలు నెలకొన్నాయి. గతంలో కార్వాన్ డివిజన్‌లో కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం, సేవా కార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్న నజ్మా సుల్తానా, ఈసారి తన స్వగ్రామమైన బస్వాపూర్ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ముందుకొచ్చారు.నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్టణంలో పని చేసిన అనుభవం గ్రామ అభివృద్ధికి ఉపయోగపడుతుందని, బస్వాపూర్‌ను సమస్యల రహిత గ్రామంగా తీర్చిదిద్దడం నా ప్రధాన లక్ష్యమని, తాగునీటి సమస్యలు, రహదారులు, డ్రైనేజీ, మహిళల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు వంటి అంశాల్లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు గుర్తున్నానని, నా సొంత ఊరిని ఆదర్శ గ్రామంగా మార్చడం నా కోరిక అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత నజ్మా సుల్తానా నామినేషన్‌కు అభినందనలు తెలియజేశారు. ఆమె నాయకత్వంలో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్న నమ్మకాన్ని పలువురు వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్ స్థానంలో విజయం సాధిస్తానన్న ధైర్యంతో నజ్మా సుల్తానా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# సర్పంచ్‌గా ఆశీర్వదించండి

– రాజిరెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తాం

– అప్పాజీపల్లి రాంపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

గజినీ వెంకట్ గౌడ్ స్వతంత్ర అభ్యర్థి నెల్లి రాజు



**కొల్చారం (ప్రజాజ్యోతి), డిసెంబర్ 04 :** సర్పంచ్ గా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని అప్పాజీ పల్లి,రాంపూర్ గ్రామాలను నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గజినీ వెంకట్ గౌడ్, స్వతంత్ర అభ్యర్థి గా నెల్లి రాజు లు అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న కొల్చారం మండలంలో గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో భాజ భజంత్రి లతో తరలి వచ్చి తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ లు విఠల్ రెడ్డి, పయాజ్ పాషా, చలం రాములు, కిషన్ ,నాగరాజు గౌడ్, రఘుపతి గౌడ్, కొంగోడు వీరేశం, సత్యనారాయణ ,శ్రీశైలం. నాగరాజు రాజు ,మంగమ్మ, జంగిటి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే ఎన్నికల వేళ అక్రమ ఇసుక రవాణా

– అధికారుల పర్యవేక్షణ కరువు – దందాకు పెరిగిన ఆస్కారం

– జాతీయ రహదారిపై అక్రమ రవాణా



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్న ప్రస్తుత సమయాన్ని ఇసుకాసురులు తమ అక్రమ దందాను యదేచ్ఛగా సాగిస్తున్నారు. గురువారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామం మీదుగా వెళ్లే 765 జాతీయ రహదారి పై పట్టపగలే అక్రమ ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా సాగింది. అక్రమ రవాణాపై పర్యవేక్షణ చేపట్టే మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు ప్రస్తుతం పూర్తిగా ఎన్నికల బందోబస్తు విధుల్లో ఉన్నారు. దీనిని తమకు అనుకూలంగా మార్చుకున్న.. ఇసుక మాఫియా. ఎవరి పర్యవేక్షణ లేదనే ధైర్యంతో, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. సహజ వనరులను దోచుకుని కృత్రిమంగా ఇసుక ఫిల్టర్ల సహాయంతో ఇసుకను శుద్ధిచేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఎన్నికలు నిర్వహిస్తున్న వేళ ఇసుక రేటుకు డిమాండ్ పెంచి, గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.



# ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

– కలెక్టర్ హైమావతి



**కొండపాక డిసెంబర్. 04: (ప్రజా జ్యోతి):-** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్‌ల పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ కె. హైమావతి ముస్త్యాల, కిష్టంపేట, కుకునూరుపల్లి, దుద్దెడ క్లస్టర్లను గురువారం సందర్శించారు. వీరన్నపేట, ముస్త్యాల, చుంచనకోట, కిష్టంపేట, లెనిన్‌నగర్, మరిముస్త్యాల, కుకునూరుపల్లి, బొబ్బాయిపల్లి, ముద్దాపూర్, రామచంద్రపూర్, దుద్దెడ, బందారం, దర్గా గ్రామాల్లో నామినేషన్‌లను అధికారులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు.నామినేషన్ తాకిడి ఎక్కువగా ఉండడంతో ఏర్పాట్లు బలహీనంగా ఉన్నాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. టోకెన్లు ఇచ్చి లైన్లలో ఉంచాలని, అర్ఓ%-%ఏఆర్ఓ రెండు కౌంటర్లలో నామినేషన్‌లు తీసుకోవాలని సూచించారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్లలో గుమిగూడనీయకుండా, అభ్యర్థి తో ఇద్దరినే అనుమతించాలని పోలీసులకు ఆదేశించారు. గుంపులుగా రాకూడదన్నారు, అధికారులువిధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మల్లన్నకు భక్తుని బంగారు కోరమిసం కానుక



**కొమురవెల్లి, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి):-** మండలంలోని గురవన్నపేట గ్రామానికి చెందిన పబ్బోజు శ్రీకాంత్ బాలచారి వారు భక్తి శ్రద్ధలతో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారికి సుమారు 10 గ్రాముల బంగారు ఆభరణాలను కోరమిసంగా సమర్పించారు. అలాగే అమ్మవార్లకు ముక్కుపడకలను కానుకగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి ఈవో టి. వెంకటేష్ వారికి బంగారు ఆభరణాలను భక్తుడు అప్పగించగా, వారు అధికారిక రసీదును జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున, ఆలయ పర్యవేక్షకులు నీల శేఖర్, అకౌంటెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపల్లి లింగాయపల్లి
# తాండ సర్పంచులతో పాటు వార్డు మెంబర్లు ఏకగ్రీవం

– గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

– సర్పంచులు దుబాసి లక్ష్మి యాదయ్య, బానోత్ లక్య నాయక్








**దౌల్తాబాద్, డిసెంబర్ 04: ( ప్రజా జ్యోతి )** గ్రామ అభివృద్ధి మా లక్ష్యంగా గ్రామాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతామని సర్పంచులు దుబాసి లక్ష్మీ యాదయ్య, బానోతు లక్య నాయక్ అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని నర్సంపల్లి, లింగాయపల్లి తండా గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రామాభివృద్ధి మా లక్ష్యంగా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలన్నిటిని పార్టీలకు అతీతంగా అందరం కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. గ్రామాల ప్రజలు మా మీద నమ్మకంతో గ్రామ సర్పంచులుగా అభివృద్ధి చేసి గ్రామాలను మండలంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. నర్సంపల్లి ఉప సర్పంచ్ గా దొడ్డి ఆంజనేయులు, లింగాయపల్లి తాండ ఉప సర్పంచ్ గా నో ఎన్నుకోబడ్డారు గ్రామ ప్రజలందరికీ భానోత్ చాందియా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు వార్డు సభ్యులు గా దుబాసి భాస్కర్, వేమ లత, బండల శేఖర్, వేమ లావణ్య , వెంగళ స్వామి, సత్య లక్ష్మి , దుబాసి పెద్ద నవీన్ , రామచంద్రం, బిక్షపతి, స్వరూప, లలిత, శాంతి, సరిత గా వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మమ్ములను ఆదరించి పదవి బాధ్యతలను అప్పజెప్పిన గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి గ్రామ సమస్యలన్నిటిని తీర్చిదిద్దుతామని గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గ్రామ సర్పంచులకు శాలువాతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై
# అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్



**కొమురవెల్లి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఐనాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ%-%విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఐ నీరేష్ మాట్లాడుతూరోడ్డుపై నడిచేటప్పుడు ఎడమవైపే నడవాలని,రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఏర్పాటు చేసిన సిగ్నల్స్‌ను గమనిస్తూ ప్రయాణించాల్సిన అవసరాన్ని, మైనర్ డ్రైవింగ్ పూర్తిగా ప్రమాదకరమే కాక చట్టపరంగా నేరమని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు అప్పగించకూడదని స్పష్టం చేశారు. అలాగే, 18 ఏళ్లు నిండిన తర్వాత మాత్రమే చట్టబద్ధంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు పాఠశాల స్థాయిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. విద్యార్థి దశ నుంచే నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా వాహనాలు వస్తున్నాయో లేదో చూసి జాగ్రత్తగా దాటాలని, ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌లపైనే నడవాలని సూచించారు.ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ కారణం లేని మరణం అంటే రోడ్డు ప్రమాదమే. ప్రతి వాహనదారుడూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ఇరువైపులా ఉన్న సైన్‌బోర్డ్స్‌ను గమనించి, సూచనలను పాటిస్తూ సురక్షితంగా డ్రైవింగ్ చేస్తే క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హత్నూరలో
# ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం

**హత్నూర, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి.** జిల్లాలో తొలివిడత నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ బుధవారం ముగిసింది. ఉపసంహరణ ప్రక్రియ అనంతరం ఒకే నామినేషన్ ఉండడంతో ఇద్దరు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. మండలం లోని పన్యాలలో సర్పంచ్ పదవికి జిన్నారం వెంకటేష్, మహమ్మద్ అ బీబ్,తొగర్ పల్లి శ్రీశైలం నామినేషన్లు వేశారు. వీరిలో మహమ్మద్ అబీబ్, శ్రీశైలం తమ నామినేషన్ లను ఉప సంహారించుకున్నారు.దీంతో జిన్నారం వెంకటేష్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. లింగాపూర్ గ్రామం లో చార్ల మణిదీప్, కాడగోని పాండు నామినేషన్లు వేయగా, పాండు నామినేషన్ ను ఉప సంహారించుకున్నారు. దీంతో చార్ల మణిదీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కాంగ్రెస్‌లో చేరిక

కండువా కప్పి ఆహ్వానించిన రాజిరెడ్డి




**కొల్చారం (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోనీ వరిగుంతం గ్రామానికి చెందిన అందనగరం ఏసురత్నం గురువారం నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. అలాగే బోడదాస్ గౌడ్ బి అర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వరిగుంతం లో కాంగ్రెస్ జెండా ఎగురాలని ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. నాయకులు విజయ్ గౌడ్, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

## నామినేషన్
# ప్రక్రియలో జాప్యం వద్దు

నానే కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో మైపాల్




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని ఆర్డిఓ సందర్శించి పర్యవేక్షించారు. రిటర్నింగ్ అధికారి, హెల్ప్ డెస్క్ సిబ్బందితో మాట్లాడి అధికారులకు కీలక సూచనలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు సందేహాలు ఏవైనా ఉన్నట్లయితే, సమర్థవంతంగా సేవలు అందించాలని చెప్పారు. నామినేషన్ పత్రాల స్వీకరణలో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్డిఓతో పాటు తాహాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మధులత, అధికారులు ఉన్నారు.

## గ్రామ ప్రజలను గెలిపిస్తే
# 24 గంటలు అందుబాటులో ఉంటా

– కొండాపూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుంటా

– సర్పంచ్ అభ్యర్థి సాయిరాం

**మనోహరాబాద్, డిసెంబర్, 4( ప్రజాజ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని యువకులకు ఉపాధి కోసం కృషి చేస్తానని గురువారం, సాయిరాం తెలిపారు.



గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ బరిలో ఉన్నానని గ్రామ ప్రజలు గెలిపించాలని కొండాపూర్ గ్రామ ప్రజలను వేడుకుంటున్నానని సాయిరాం అన్నారు. గ్రామ ప్రజలు నన్ను గెలిపిస్తే గ్రామంలో మార్పుతో పాటు అభివృద్ధికి తోడ్పడుతాను ప్రజలకు సేవ చేస్తూ 24 గంటలు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## అవ్వ తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

– అల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి కిషోర్ గౌడ్



**తాండూరు డిసెంబర్ 4 ప్రజాజ్యోతి :** అవ్వ తనకు ఒకసారి అల్లాపూర్ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కిషోర్ గౌడ్ గ్రామ ప్రజలతో చెప్పారు. గురువారం రోజు గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అయ్యప్ప స్వామి మాలలో ఉండి చెప్తున్నానని తనను ఓ బిడ్డగా ఆదరించాలని కోరారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో తనకు ఎన్నికల అధికారులు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పలువురు అభిమానులు ఉన్నారు.

## సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి గౌడ్





**తాండూరు డిసెంబర్ 4 ప్రజాజ్యోతి :** ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఆర్ విజయలక్ష్మి గౌడ్ ప్రజలకు చెప్పారు. గురువారం రోజు గ్రామంలోని భవానీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిం చామని చెప్పారు. గ్రామ ప్రజలతో తన భర్త ఆర్ సి గౌడుకున్న ఆత్మీయ అనుబంధం తనను సర్పంచ్ అభ్యర్థిగా భరిలో ఉండే విధంగా చేసింద న్నారు. మల్కా పూర్ గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా ఎన్నుకుంటే ఇప్పటివరకు తన భర్త చేస్తున్న సేవా కార్యక్రమా లతో పాటుగా గ్రామ ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడే విధంగా అత్యవసర వైద్య సేవల అందించేందుకు మల్కాపూర్ అంబులెన్స్ సేవల కోసం (ప్రత్యేక వాహనం) ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఏ ఇంటిలోనైనా ఆడపిల్ల జన్మిస్తే ఆ ఇంటికి రూ 2000ల రూపాయల సహాయం చేస్తాం, ప్రజల ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం కోసంప్రతి నెల కూడ ఉచిత వైద్య క్యాంప్ ఏర్పాటు చేస్తామ న్నారు. అదేవిదంగా యువ తకు అత్యంత ఇష్టమైన క్రీడా ప్రాంగణం (క్రికెట్ గ్రౌండ్), పేదిం టి ఆడపడుచు వివాహానికి రూ 5000ల ఆర్థిక సహాయం, మహిళల కోసం మరుగుదొడ్ల సదుపాయం, గర్భిణి స్త్రీలకు ఆర్.సి గౌడ్ కిట్ ను అందిస్తామని చెప్పారు. ప్రస్తుతం చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటామని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ హసేన్ పటేల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్,రఘు గౌడ్, యువకుడు అరవింద్, మహిళలు యువకులు ఉన్నారు.

## చెన్నప్పను సర్పంచ్‌గా గెలిపించండి

– గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేద్దాం

– యువ నాయకుడు గోపాల్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 4 ప్రజాజ్యోతి :** అల్లాపూర్ గ్రామ సర్పంచ్‌గా గ్రామానికి చెందిన వడ్డె చెన్నప్పను గెలిపిస్తేనే అన్ని విధాల గ్రామం అభివృద్ధి చెందుతుందని యువ నాయ కుడు గోపాల్ రెడ్డి స్థానిక ఓటర్లకు( ప్రజలకు) గుర్తు చేశారు. గురువారం రోజు భారీగా తరలివచ్చిన అభిమా నుల మధ్య ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు సర్పంచ్ అభ్యర్థి అయిన వడ్డె చెన్నప్ప కు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈనెల 11న గ్రామంలో జరిగే ఎన్నికలలో ప్రజలందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకొని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి, అలాగే వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు కేటాయించిన ఆయా గుర్తుల పైన మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, పెద్దలు ప్రతాప్ రెడ్డి, పలువురు యువకులు పాల్గొన్నారు.

## మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలి

జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 04(ప్రజాజ్యోతి) :** జిల్లాలో పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశ హాలు నందు ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరు లు పోలింగ్ రోజున చేపట్టే విధివిధానాల శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు యాస్మిన్ బాష జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లో594 గ్రామా పంచయతిలకు గాను 98 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణ మొత్తానికి కండ్లు, చెవులు మైక్రోఅబ్జర్వర్లె నని, ఎన్నికల నియమావళిని అనుసరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. వికారాబాద్, తాండూర్, కోడంగల్, పరిగి నియోజకవర్గాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకమని అన్నారు. తప్పక చెక్ లిస్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని, వెబ్ క్యాస్టింగ్, పోలింగ్ బూత్‌లో ప్రిసైడింగ్ అధికారి కరెక్ట్‌గా చేస్తున్నారా లేదా వారు చేసే ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని తెలిపారు.పోలింగ్ రోజున పోలింగ్ నిర్వహణ పరిశీలన చేయాలని సూచించారు. ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా బ్యాలట్ బాక్సు ఖాళీ గా ఉన్నాయా లేదా చెక్ చేయాలనీ, సీలింగ్ చేస్తున్నారా, లేదా చెక్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు రిపోర్ట్ లు సబ్మిట్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లో ప్రశాంతంగా నిబద్ధతతో పనిచేయాలని పరిశీలనకు ప్రాధాన్యత ఉండాలని, విధుల పట్ల ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విదులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లు కు ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు చేయాల్సిన విది విధానాలు మాస్టర్ ట్రైనర్స్ రామ్ రెడ్డి, కృష్ణా రెడ్డి పని చేయు విధానం గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిఆర్‌డిఓ శ్రీనివాస్. ఎల్‌డిఎం యాదగిరి, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, మైక్రో అబ్జర్వర్స్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగిపోయిన అంబికా కాలనీ

– దక్షిణ మూర్తి అయ్యప్ప సేవ సమితి

– భక్త మండలి ఆధ్వర్యంలో మహా పడిపూజ మహోత్సవం





**బాలానగర్, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ బుధవారం బాలానగర్ పరధిలోని అంబికా కాలనీలో అయ్యప్ప మండల 36వ మహాపడి పూజా మహోత్సవం అల్లంశెట్టి లక్ష్మీనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. దక్షిణ మూర్తి అయ్యప్ప సేవ సమితి – భక్త మండలి' సేవాసమాజం ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ కన్నుల పండుగగా ఘనంగా కొనసాగింది. హర హర సుతన.. స్వామియే శరణం.. ఆయప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి శరణు గోషతో అంబికా కాలని పురవీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 300 మందికిపైగా అయ్యప్ప భక్తులు హాజరై శబరిమల అయ్యప్ప స్వామిని ఘనంగా పరిపూర్ణానందంతో పూజించి దైవ ప్రసాదాలు అందుకున్నారు. భక్త మండలి అధ్వర్యంలో స్వాములకు, భక్తులకు అల్పాహార బిక్షను ఏర్పాటు చేశారు. అనంతరం లక్ష్మీనారాయణ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపా కటాక్షాల తో మీరు, మీ కుటుంబ సభ్యులందరూ కూడా ఆయురారోగ్యాలు తో పాటు సుఖ సంతోషాలతో, సిరి సంపదలు సిద్దించాలని అందరికీ దేవ దేవుడు అయినటువంటి పరమశివుడిని వెడుక్కొన్నట్లు తెలియజేశారు.

## కుటుంబ కలహాలతో ఇంటి నుండి వెళ్లిపోయిన భర్త

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలోని ప్రకాష్ నగర్ చెలుమోజు జంగయ్య చారి చంద్రకళ దంపతులు తన కూతురు వర్షిని కుమారుడు అర్జున్ లతో కలిసి నివసిస్తు న్నారు. భార్యాభర్తలు ఇద్దరూ తమ ఇంటిలోనే ఇత్తడి చెంబులు రాగి చెంబులకు నగిశీలు చెక్కుతూ వచ్చిన డబ్బులతో జీవనం కొనసాగిస్తున్నారు. వాళ్ల కూతురుకు ఇటీవల వివాహం కాగా కుమారుడు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఇటీవల జంగాచారి అన్న కుమారుడి వివాహం జరగడంతో చంద్రకళ పెళ్లి పనుల్లో పాల్గొనేందుకు పక్కనే ఉన్న తన బావ ఇంటికి వెళ్ళింది. ఇంట్లో పిల్లలు ఎవరు లేకపోవడంతో ఇదే అదనుగా భావించిన జంగాచారి నగిశీలు చెక్కడానికి తీసుకువచ్చిన సుమారు 30 వేల రూపాయల విలువైన ఇత్తడి చెంబులు రాగి చెంబులను ఇంటి నుండి పక్కకు




జంగాచారి తీసుకొని వెళ్ళాడు.ఈ క్రమంలో ప్రతిరోజు జంగాచారి మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో అనుమానం వచ్చిన చంద్రకళ నవంబర్ 30 ఆదివారం రోజు ఉదయం ఇత్తడి రాగి చెంబులను పరిశీలించగా తక్కువగా ఉండడంతో ఇక్కడ ఉన్న ఇత్తడి రాగి చెంబులు ఏమయ్యాయి అని తన భర్తను అడిగింది.మద్యం మత్తులో ఉన్న అతను మారు మాట్లాడకుండా అక్కడి నుండి వెళ్ళిపోయాడు.అర్థగంట తరువాత ఇంటి నుండి బయటకి వెళ్ళిపోయాడు.సాయంత్రం అయినా కూడా తన భర్త ఇంటికి చేరుకోకపోవడంతో ఇరుగుపొరుగు ఇళ్లలో బంధువుల ఇళ్లలో పరిచయస్తుల వద్ద ఆరా తీసిన జాడ తెలియలేదు.

గతంలోనూ ఇలా రెండు మూడుసార్లు అలిగి వెళ్లి తిరిగి రెండు రోజుల్లో ఇంటికి వచ్చేవాడని,ఐదు రోజులు గడుస్తున్న తన భర్త ఇంటికి చేరలేదని భార్య చంద్రకళ చెప్పింది.ఇంటి నుండి వెళ్లే సమయంలో క్రీమ్ కలర్ షర్టు బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని,బాధితుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం

– నిబద్ధత, సౌమ్యత, ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన అజాతశత్రువు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో రోశయ్య చిత్రపటానికి టీపీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదితరులు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాధారణ జీవనం, ఉన్నత ఆచరణతో రాష్ట్ర రాజకీయాలకు నాణ్యత తీసుకువచ్చిన రోశయ్య ఆర్థిక క్రమశిక్షణ, ప్రజాహిత నిర్ణయాలు, నైతిక పాలనకు ప్రతీక. ఆయన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, పార్టీ పట్ల చూపిన అంకితభావం ఈ తరానికి కూడా మార్గదర్శకమే. ఈ రోజు ఆయనను స్మరించుకుంటూ, ప్రజాసేవ, బాధ్యతాయుత పాలన, నైతిక రాజకీయాలు అనే ఆయన చూపిన మార్గంలో కట్టుబడి ముందుకు సాగుతున్నాం అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ప్రజల విశ్వాసం మీద నిలిచిన పార్టీ

– మత రాజకీయాలతో ఆ విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నది బీజేపీ

– అన్ని రంగాల్లో బలమైన మార్పులు తీసుకొస్తూ తెలంగాణను 2047 నాటికి దేశంలోనే ముందంజలో నిలపడం మా లక్ష్యం

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ దాదాపు 140 ఏళ్లుగా ప్రజల విశ్వాసం మీద నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బీజేపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని గాంధీ భవన్ లో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కరుడుగట్టిన హిందుత్వవాది సీఎం రేవంత్ రెడ్డి, వారు మాట్లాడింది భావజాలం గురించి, మతం గురించి కాదు ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తోంది అని అన్నారు. బీజేపీ వాళ్ళకి ఏందంటే వాళ్ళు రేవంత్ రెడ్డి చెప్పిన దాంట్లో పాజిటివ్ తీసుకోకుండా దాన్ని ముక్కలు చేసి ప్రజల మనసుల్లో చెడు భావాన్ని నింపి రెచ్చగొట్టి మరొకసారి రాజకీయ లబ్ధి పొందుదామని ప్రయత్నం తప్ప వారి ప్రయత్నం ఉదాప్రయాస అని అన్నారు. కొంతమంది మాట్లాడుతున్నారు క్షమాపణ చెప్పాలని, కొంతమంది దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారు, హిందూత్వ ద్రోహి అంటున్నారు. మీకు తెలివి ఉందా లేక లేదా, మీరు మాట్లాడే మాటలు ఏమైనా అర్థం ఉందా? మీరు అసలు ఏం మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి ఏం మాట్లాడాడు సమాజంలో జరుగుతుంది, సమాజంలో మనం జీవిస్తున్న విధానంలో మాట్లాడాడు. ఇంకా ఆయన ప్రాక్టికల్ గా ఒక ఉదాహరణ చెప్పారు. నేను పీసీసీ అధ్యక్షుడిని అయినప్పుడు అని రేవంత్ రెడ్డి ఉదహరిస్తూ, ఆరోజు నన్ను అందరూ వ్యతిరేకించారు. నేను అందరి ఇళ్లల్లోకి వెళ్లి చేతులు జోడించి సహకరించమని కోరాను. ఈ రోజు అందరూ సహకరించి, మా నాయకులందరూ కాంగ్రెస్ పార్టీ కలిసికట్టుగా సహకరించి ఒక దుర్మార్గ పాలనను అంతమొందించి ఒక ప్రజా పాలనని ఆవిష్కరించింది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న విధానమే సమాజం మీద విషం కక్కే విధానం. భారతీయ జనతా పార్టీ నాయకులకి, ఆ మాట్లాడే హి సో కాల్డ్ హిందుత్వ వాదులకి, హిందూ మతం మీద, హిందూ ధర్మం మీద గౌరవం లేదు. కాబట్టే రేవంత్ రెడ్డి హిందూ ధర్మాన్ని, జీవన విధానాన్ని ఆయన అనుభవించిన విధానాన్ని కలిపి చెప్తే తట్టుకోలేకపోయారు. మీరు మాట్లాడితే రాముడు కాదు, మేమందరం కూడా రాముడు భక్తులమే. మేమందరం కూడా హిందువులమే. మేమందరం హిందూ జీవన విధానంలో జీవిస్తున్న వ్యక్తులమే.ఈ రోజు న్యాయ వ్యవస్థ నుంచి మొదలుకొని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, అన్ని వ్యవస్థలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. దానికి సమాధానం చెప్పండి. తెలంగాణకి నిధులు ఏమి ఇచ్చారు, దానికి సమాధానం చెప్పండి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామచందర్ రావు మీరు ఈ ప్రశ్నలకి సమాధానం చెప్పండి. మీ భాగస్వామ్యం ఏమిటి తెలంగాణ అభివృద్ధిలో అది చెప్పండి. అంతేగాని అవాకులు, చవాకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలకి పెడర్థాల తీసి, ప్రజలు తప్పుదోవ పడొద్దు అని తెలియజేస్తూ, మరొక్కసారి బీజేపీ నాయకుల్ని మీ జీవితం మొత్తం, బతుకంతా మతాన్ని రాజకీయాలకు అడ్డుపెట్టుకొని బతికే బతుకే తప్ప ఆ మతంలో ఉన్న సామరస్యాన్ని, ఆ మతంలో ఉన్న భిన్నత్వాన్ని, ఆ మతంలో ఉన్న ఏకత్వాన్ని మనకి ఇంతమంది దేవుళ్ళను ఇచ్చింది. మేము హిందూ దేశంలో బతుకుతున్నాం, భారతదేశంలో బతుకుతున్నాం, భారతదేశం గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వం, మేము అదే జీవన విధానంలో ఉన్నాం కాబట్టి మేము ఏ మతాన్ని కించపరచము, అదే విధంగా మా మతంలో మేము బతుకుతాం, పక్క మతాన్ని గౌరవిస్తాం అని తెలియజేస్తూ, బీజేపీ నాయకులకి మరొక్కసారి హెచ్చరిక చేస్తూ, ఇలాంటి అవాకులు చెవాకులు తప్పుదోవ పట్టించే మార్గాన్ని బంద్ చేయమని తెలియజేస్తున్నాం. మా ముఖ్యమంత్రి ఈ రోజు రెండు సంవత్సరాలు కంప్లీట్ అయిన సందర్భంగా ఫ్యూచర్ సిటీ ఈ దేశానికి, ప్రపంచానికే హైదరాబాద్ ఆదర్శంగా ఉండాలని ఒక ప్రణాళిక ప్రకారం 2047 రైస్ ఇన్ తెలంగాణ అవిష్కరించబోతున్నారు. తెలంగాణ ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధికి బాటలు వేయబోతున్నారు. కోర్ సిటీగా, అర్బన్ సిటీగా, రూరల్ సిటీగా తెలంగాణను విభజించి, ప్రతి తెలంగాణలో ఉన్న ప్రతి పౌరుడికి భవిష్యత్తు ఆశజనకంగా, భవిష్యత్తు సుందరంగా, భవిష్యత్తులో ప్రశాంతంగా తెలంగాణలో బతకగలుగుతామని ప్రపంచ దేశాలకి, అనేక రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తూ చేస్తుంటే, ఆయన మాట్లాడిన మంచి మాటల్ని, ఆయన మాట్లాడిన హితబోధని, ఆయన అనుసరించుకున్న జీవితాన్ని మీరు తప్పుగా చిత్రీకరించి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు.

## కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని వీడ లేదు

– నామినేటెడ్ పదవుల్లో నాకు స్థానం కల్పించాలి…చిరుమర్తి రాజు



**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని 2009 నుండి పార్టీలో కొనసాగుతున్నానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు అన్నారు. గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (టీపీసీసీ) ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని చిరు మూర్తి రాజు ఆయన నివాసంలో పార్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నానని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన, బెదిరింపులు వచ్చిన భయపడలేదని, నా శ్రమణి గుర్తించి నాకు నామినేటెడ్ పదివి ఇవ్వాలని కోరారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ గతంలో 6 వ ఫేస్ వాసులుకు మరియు జేఎన్టీయూ కి మధ్యన ఉన్న డ్రైనేజ్ సమస్యను గురువారం స్థానిక ప్రజలు కార్పొరేటర్ గారి దృష్టి కి తీసుకువచ్చారు. వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు సమస్య పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ నేపద్యంలో ఇప్పటికి డ్రైనేజ్ సమస్య కొంతమేర పూర్తి కాగా, మిగిలిన పెండింగ్లో ఉన్న పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అవసరమైన నిధులు కేటాయించి త్వరితగతిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని రిజిస్ట్రర్ వెంకటేశ్వరరావు ని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం అంబేద్కర్ పార్కులో కూడా డ్రైనేజీ సమస్య ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా అక్కడ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఈ శ్రీనివాస్ కు సూచించారు. అనంతరం పివి నరసింహారావు పార్కు లో చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ పనులు జరుగుతున్న తీరును పరిశీలించి, పనులు త్వరగా పూర్తిచేసి



ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, సోమేష్, కృష్ణంరాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

– అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ దీప్తిశ్రీ నగర్ లో గురువారం అయ్యప్ప స్వామి భక్తుడు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివారికి జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా స్వాములకు, భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, ఉదయ్ కిరణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం

## ఇటుక బట్టీల్లో పిల్లలను బడిలో చేర్పించండి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 4( ప్రజాజ్యోతి)**
జిల్లాలోని వలస కార్మికుల పిల్లల



చదువును ప్రోత్సహిస్తామని, ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతి గదులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.గంగాధర మండలం గట్టుభూత్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఇక్కడ 42 మంది వలస కార్మికుల పిల్లలని గుర్తించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని చిన్నారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివిధ భాషల్లో పలుకరించి చదువు, స్వస్థలం, కుటుంబ సభ్యుల వివరాల వంటివి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లలందరినీ గుర్తించి వారికి సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది సుమారు 500 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పి చదువు చెప్పించామని అన్నారు. ఈ సంవత్సరం కూడా మరిన్ని పాఠశాలల్లో ఈ పిల్లల కోసం ప్రత్యేక తరగతి గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు వచ్చే పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం, పోషకాహారం అందిస్తామని తెలిపారు. ప్రత్యేక మెడికల్ క్యాంపు ల ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని అన్నారు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసే పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి పాఠశాల వరకు రవాణా సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు. కార్మికుల పిల్లలు వివిధ రాష్ట్రాల నుండి వస్తున్నందున



వారికి ఇంగ్లీషులో బోధన చేయాలని సూచించారు. గణితం ఇంగ్లీషు సబ్జెక్టులను ముఖ్యంగా బోధించాలని విద్యా వాలంటీర్లను ఆదేశించారు. దీనివల్ల వారు భవిష్యత్తులో ఏ రాష్ట్రానికి వెళ్లినా ఉపయోగపడుతుందని అన్నారు. కార్మికుల పిల్లలకు అవసరమైన యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్కులు వంటివి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పూర్వ ప్రాథమిక పాఠశాల సందర్శన విద్యాశాఖ ఆధ్వర్యంలో గట్టుబూత్కూరు మండల ప్రాథమిక పాఠశాలలోని పూర్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పిల్లలతో మమేకమయ్యారు. ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం నుండి వచ్చిన అన్ని ఆట వస్తువులను, పుస్తకాలను వినియోగించాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రజిత, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో మెరిపించిన కోటా కాలేజ్ విద్యార్థిని రిషిక

**అభినందించిన కోట జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27 నుంచి 30 వరకు ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కరీంనగర్ కోటా కాలేజీ విద్యార్థిని కె. రిషిక ప్రతిభతో మెరిశారు. జూనియర్స్ 16%-%18 ఏళ్ల విభాగంలోని కుమితే (ఫైట్) స్పర్ధలో రిషిక ద్వితీయ స్థానం సాధించి వెండి పతకం గెలుచుకోగా, కటా విభాగంలో కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఉపాధ్యాయుల శిక్షణ%ొ% తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితం రిషిక ప్రదర్శనపై కాలేజ్ నిర్వాహకులు, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, కఠిన సాధన, కోచ్‌ల మార్గదర్శకాలు ఆమె విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. వరుసగా జాతీయ స్థాయిలో రాణించడం రిషిక భవిష్యత్తు క్రీడా ప్రస్థానానికి దోహదపడుతుందన్నారు. అభినందన సభలో డాక్టర్ డి.అంజిరెడ్డి ప్రశంసలు గురువారం నిర్వహించిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో కోటా జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి వేదికపై మా విద్యార్థిని రిషిక ఇంత కీలకమైన విజయాన్ని సాధించడం ఎంతో గర్వకారణం. కోటా రెసొనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అకడెమిక్స్‌తో పాటు క్రీడల్లోనూ తమ సామర్థ్యాన్ని రుజువు చేస్తున్నారు. రిషికలాంటి ప్రతిభావంతుల కోసం అవసరమైన అన్ని సదుపాయాలు, శిక్షణ కాలేజ్ తరఫున అందిస్తూనే ఉంటాం" అని అన్నారు. రిషికను శాలువాతో సన్మానించి, తదుపరి పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు, క్రీడా విభాగాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ గోశాల సంపర్క్ ప్రముఖ్ గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 4( ప్రజాజ్యోతి)**
తెలంగాణ గోశాల సంపర్క్ ప్రముఖ్ గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు.



బుధవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి ని తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్ ప్రముఖుగా నియమించారు. ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి గత మూడు దశాబ్దాలకు పైగా గోమాత సేవలో పూర్తి సమయాన్ని తన జీవితాన్ని కేటాయించారు. ఉత్తర తెలంగాణలోని దాదాపు 6 ఉమ్మడి జిల్లాలో పర్యవేక్షణ ఎన్నో వేల గోమాత లను కబేళాల నుంచి కాపాడి ఎంతోమంది ఆసక్తి కలిగిన రైతులకు ఇస్తూ గో సేవను ప్రోత్సహిస్తూ, దేశీయ గోమాత సంతతిని కాపాడాలని కంకణం కట్టుకున్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తనపై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన తన జీవితంలో సింహ భాగాన్ని భారతీయ దేశి గోసంతతిని కాపాడి దాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా రాధాకృష్ణారెడ్డి పనిచేస్తూ వస్తున్నారు. ఈ ఆరు జిల్లాల్లో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో గ్రామస్థాయిలో కూడా కమిటీలను నియమిస్తూ ఎంతోమంది యువగోరక్షకులకు ఆదర్శంగా నిలుస్తూ వారికి ధైర్యాన్ని ఇస్తూ ప్రోత్సహిస్తూ వాళ్ళందరి వెనుక ఉండి ఆయన నడిపిస్తూ వస్తున్నారు.రాధాకృష్ణారెడ్డి తోడ్పాటు కృషి పట్టుదల ఇవన్నీ మున్ముందు వచ్చే యువగోరక్షకులు అందరికి ఆదర్శంగా నిలుస్తుంది.

# కొణిజేటి రోశయ్య వర్ధంతి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 4( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ




సందర్భంగా కొణిజేటి రోశయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోశయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏవో సుధాకర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 04,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ నుండి నర్సింగ్ కళాశాల రోడ్డులో 1 కోటి రూపాయలతో డ్రైనేజీ ,20వ వార్డులో 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, డిఈ ఆనంద్,కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్ అడువల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్లు అనుమల్ల కృష్ణ హరి, శ్రీలత రామ్మోహన్రావు, జుంబర్తి రాజ్ కుమార్,మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పారమిత విధ్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 4( ప్రజాజ్యోతి)**
స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల స్కాట్స్ అండ్ గైడ్స్ నవంబర్ 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన 19 వ జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో 10 మంది స్కాట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులు పాల్గొన్నారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో భాగంగా నవంబర్ మాసంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో "వికసిత్ యువ - వికసిత్ భారత్" అనే నినాదంతో నిర్వహించిన జంబూరి క్యాంపుకు కరీంనగర్ జిల్లా నుండి 18 మంది విధ్యార్థులను ఎంపిక చేయగా అందులో పారమిత పాఠశాల నుండి 9 వ తరగతి చదువుతున్న పి. శ్రీనిక, పి. శ్రీజై 8 వ తరగతి చదువుతున్న అర్ దివిజ, పి. వర్ణిక, కె. శ్రీహిత, ఎమ్. సాన్విక, కె. కీర్తి చైతన్య, ఎమ్. తనుశ్రీ , సి.హెచ్. సమర్థ్ , కె. రాజేష్ లు గైడ్ కెప్టెన్ రజిత ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో జరిగిన జంబూరి క్యాంపుకు ఎంపికయ్యారు. క్యాంప్ లో భాగంగా వారం రోజులపాటు నిర్వహించిన మార్చ్




ఫాస్ట్, జానపద నృత్యాలు, బి. పి. ఎక్సర్సయిజ్, క్యాంప్ క్రాఫ్ట్, రంగవల్లి, డ్రాయింగ్, శారీరక సామర్థ్య పరీక్షలు మొదలగు పోటీలలో పాల్గొన్నారు. ఇట్టి పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విధ్యార్థిని విధ్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల అధినేత డా: ఇ. ప్రసాదరావు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి. యు.యం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ కెప్టెన్ రజిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్కాట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులను అభినందించారు.

# సాయిబాబా ఆలయంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్04, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టంములోని కృష్ణా నగర్ లోని సాయి బాబా ఆలయంలో దత్త జయంతి పురస్కరించుకొని గత వారం రోజులుగా కొనసాగుతున్న గురు చరిత్ర పారాయణం డిసెంబర్04 గురువారం రోజు తో ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ





పౌరాణిక పండితులు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ల విశు శర్మ, రాజేశ్వర శర్మ, కార్యక్రమ క్రతువు నిర్వహించారు. సామూహిక పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, కలశ ఉద్వాసన అవ భృత స్నానం, తీర్థ ప్రసాద వితరణ, మహదా శీర్వచనం, మహా అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కుమార్,నాగుల కిషన్ గౌడ్ మారకైలాసం, పురుషోత్తం రావు, కంచికిషన్,కడలి రామకృష్ణారావు, చిలక మారి గంగాధర్, యాదగిరి మారుతీరావు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గాల ఏకగ్రీవ ఎన్నిక

## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**బీర్ పూర్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):**
జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి,



బీర్ పూర్ మండలం గోండు గూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో, నూతన పాలకవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఈ నేపథ్యంలో, నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఈరోజు జగిత్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేనూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి, వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధే నా లక్ష్యం. నూతనంగా



ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, ఆదర్శవంతమైన పాలన అందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని " ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి, గోండుగూడెం నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గ సర్పంచ్‌లు వనిత ఆనంద్, దీపకల్పన రామచంద్రం, ఉప సర్పంచ్‌లు దుమాల సుమన్, పెంద్రం సీతారం, వార్డు సభ్యులు, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మాజీ సర్పంచ్‌లు దుమాల తిరుపతి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవవిడత నామినేషన్ల పరిశీలన పూర్తి


**సర్పంచ్ కు....120**

**వార్డు స్థానాలకు...489 ఓకే**

**అప్పారావుపేట గ్రామంలో నామినేషన్ రిజెక్ట్**

**ఎంపీడీఓ స్వరూప**

**కొడిమ్యాల,డిసెంబర్ 04,(ప్రజాజ్యోతి):**
కొడిమ్యాల మండలంలో రెండవవిడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మంగళవారంతో పూర్తి కాగా నామినేషన్ పరిశీలన ప్రక్రియ బుధవారం పూర్తయింది.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల రిటర్నింగ్




అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు దాఖలైన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.చివరిరోజు భారీగా నామినేషన్లు రావడంతో 24 పంచాయితీలకు 120 నామినేషన్లు,216 వార్డు సభ్యుల స్థానాలకు 489 నామినేషన్లు వచ్చాయి.అయితే ఆయా గ్రామాల్లో రాత్రి వరకు కూడా నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగింది.పూడూర్ క్లస్టర్లోని అప్పారావుపేట గ్రామంలో డిక్లరేషన్ ఫారంపై అభ్యర్థి సంతకం చేయలేదనే కారణంతో వార్డు సభ్యుని నామినేషన్ రిజెక్ట్ చేయడం జరిగిందని ఎంపీడీఓ స్వరూప తెలిపారు.ఆమోదించిన నామినేషన్లపై గురువారం అభ్యంతరాలు స్వీకరిస్తారు.ఈ అభ్యంతరాలను శుక్రవారం పరిశీలించి పరిష్కరిస్తారు.6న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. అనంతరం అభ్యర్థుల తుదిజాబితా ప్రకటించి గుర్తులు కేటాయిస్తారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

**కథలాపూర్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మార్గశిర పూర్ణిమ సందర్భంగా గురువారం స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మంగళ స్నానాలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారికి మామిడిపెల్లి రవి లలిత దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాతసేవ, విఘ్నేశ్వరపూజ, స్వస్థివాచనము, అఖండ దీపారాధన, రుత్విగ్వరణం, కలశస్థాపన, మంటపారాధన, స్థాపిత



దేవతాపూజ, అగ్నిప్రతిష్ఠ, హవనములు కొనసాగించారు. అనంతరం అవాహిత దేవతాహవనం, స్థాపిత దేవత మూలమంత్ర హవనం, రుద్రగురు గీతాహవనం, జయాదుల, బలిహరణం, పూర్ణాహుతి, మంగళహారతతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, మహాప్రసాదన నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఎన్నికలు ప్రశాంతంగా
## జరిగేలా చూడండి ఏసిపి వసుంధర



**సత్తుపల్లి డిసెంబర్04(ప్రజా జ్యోతి)** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో, సర్పంచ్ బరిలో చాలామంది నామినేషన్ వేస్తుండటంతో, కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్ గురువారం మండల పరిధిలోని రుద్రాక్షపల్లి, గంగారం,బేతుపల్లి ఎన్నికల నామినేషన్ సెంటర్లను సిఐ తుమ్మలపల్లి శ్రీహరితో పరిశీలించారు. పోలింగ్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా, అందరికీ అందుబాటులో మెటీరియల్ ఉందా లేదా అని ఆర్ ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగినా పోలీసులకు తెలియజేయాలని, ఎన్నికల సక్రమంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. నామినేషన్ సెంటర్ల వద్ద విధుల్లో ఉన్న సిబ్బందికి, విధులు ఎలా నిర్వర్తించాలి అనే విషయాన్ని తెలియజేశారు. ఆమె వెంట ఎస్ ఐ వీరప్రసాద్ ఉన్నారు.

### కారేపల్లిలో ఘనంగా
## అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమం





**కారేపల్లి,డిసెంబర్ 4, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గంగమ్మ గుడి సమీపంలో ఉన్న అయ్యప్ప బృందం పీఠం వద్ద అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.గురు స్వాములు అయ్యప్ప మాల దారులతో స్వామికి ప్రత్యేక పూజలు చేయించిన తర్వాత ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప మాల ధారణ స్వాములతో పాటు భక్తులు కూడా చేసిన భజనలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. అయ్యప్ప మాలధారణ స్వాముల కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, శ్రేయోభిలాషులతో ఆ ప్రాంతమంతా సందడి నెలకొని, పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.అనంతరం స్వాముల కుటుంబీకులు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు దాతలను అయ్యప్ప స్వాములు వారితో సత్కరించారు.

## అంగవైకల్యం శరీరానికే మనసుకు కాదు
### - ఎంఈఓ జయరాజు



**కారేపల్లి,నవంబర్ 4, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలో గల భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఈ ముగింపు సభకు మండల విద్యాశాఖ అధికారి డి.జయరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదన్నారు.వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సమగ్ర శిక్షావారు ఉచిత ఉపకరణాలు,ఉచిత ఆపరేషన్స్,అలోవెన్సెస్ అన్ని ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా ఫీజియోథెరపి సేవలు కూడా ఇవ్వడం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందు ఐఈఆర్పి సేవలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫిజియోతెరపిస్ట్ రూతమ్మ,ఐ ఈఆర్పి వెంకటలక్ష్మి, కృష్ణయ్య,అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### భారీ జన సందోహం నడుమ
## దీవెల వెంకటేశ్వరావు నామినేషన్ దాఖలు







**తల్లాడ, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దీవెల వెంకటేశ్వరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. గ్రామస్తులతో కూడిన ప్రజలు భారీగా హాజరు కావడంతోపాటు వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ఆయన నామినేషన్ వేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, గ్రామాన్ని అభివృద్ధి చేసిన నేతగా ఆయనకు మంచి పేరుంది. ఆయన భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు జక్కంపూడి కిషోర్, వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, కొత్త వెంకటగిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, సామినేని రామ అప్పారావు, సమక్షంలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సింగరేణి మండలంలో నామినేషన్
## కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ



**కారేపల్లి,డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలంలో కొనసాగుతున్న మూడో విడత కొనసాగుతున్నస్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీజ గురువారం పరిశీలించారు.నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు,నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని నామినేషన్ దరఖాస్తులను ఆమె సమీక్షించారు.నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అధికారులు, సంబంధిత సిబ్బందికి ఇచ్చారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, ఎంపిఓ, ఎం. రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు నెహ్రు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల ఆక్రమణ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పోడు భూములలో 11 కేవి లైన్ ఇన్సులేషన్‌కు ప్రతిపాదనలు
- వైల్డ్ లైఫ్ సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- కోతుల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి
- అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లాలోని అటవీ భూముల ఆక్రమణకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాల్వల నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల సేకరణ నిమిత్తం అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూ కేటాయింపు కోసం గిరిజన కార్పోరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న 100 ఎకరాలు బదిలీ చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూమిని గుర్తించి 15 రోజులు గడిచినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన కార్పొరేషన్ సొసైటీ భూములకు సంబంధించి ప్రత్యేకంగా సర్వేయర్ లను కేటాయించి భూముల సర్వే వెంటనే చేపట్టాలని, సోమవారం నాటికి 100 ఎకరాల భూమి సిఏ కోసం బదలాయింపు ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.పోడు భూముల పట్టా పొందిన కొంత మంది రైతులను మభ్యపెట్టి సమీపంలో ఉన్న అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతుందని, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఇంచు అటవీ భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.వైల్డ్ లైఫ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ జంతువులను వేటాడితే 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. పోడు భూముల పట్టా ఉన్న ఎవరైనా అడవి జంతువుల వేటకు పాల్పడిన, అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నించిన గతంలో జారీ చేసిన పట్టా రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతంలో పోడు భూములలో 11 కేవి లైన్ లలో ప్రాధాన్యత క్రమంలో ఇన్సులేట్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.నీలాద్రి అర్బన్ పార్క్ పక్కన ఉన్న సింగరేణి కాలరీస్ బ్లాస్టింగ్ సమయంలో జింకలు పార్క్ కాంపౌండ్ దూకి రోడ్డు పైకి వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నాయని, పార్క్ కాంపౌండ్ వాల్ ఎత్తును వీలైనంత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఎఫ్.ఆర్.ఓ. దగ్గర ఉండి అవసరం మేరకు నిర్మాణ పనులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.నీలాద్రి, వెలుగుమట్ల, పులిగుండాల అర్బన్ పార్క్ లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.యువత, పిల్లలను ఆకర్షించేలా అర్బన్ పార్క్ లో జంతువులను ఏర్పాటు చేయాలని అన్నారు. నైట్ సఫారీ ఏర్పాటు అవకాశాలు పరిశీలించాలని అన్నారు.అటవీ ప్రాంతంలో జరిగే నిర్మాణాలలో తప్పని సరిగా డ్యూరబుల్ పరికరాలు వినియోగించాలని అన్నారు.గ్రామం నుంచి కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు కోతుల సమస్య ఉందని అన్నారు. రోడ్డుపై ఎక్కడ కూడా కోతులకు ఆహార పదార్థాలు ఇవ్వవద్దని, దీనికి సంబంధించి అవగాహన కార్యక్రమాలు, బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ గిరిజనులు సాగుచేసే భూములకు ప్రభుత్వం అందించిన పోడు పట్టాలు ఎట్టి పరిస్థితుల్లో విస్తరించడానికి వీలు లేదని,పొడుపట్టాల్లో సమీపంలో ఉన్న అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ భూముల బండ్ లపై ఉపాధి హామీ క్రింద గచ్చకాయ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా నుంచి వెట్ ల్యాండ్ లను గుర్తించి వాటి సంరక్షణకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొదటి విడత చింతకాని మండలంలో తుమ్మలమ్మ చెరువు వద్ద వెట్ ల్యాండ్ గుర్తించామని, దీని సంరక్షణకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.రెండవ విడతలో జిల్లాలో కనీసం 100 వెట్ ల్యాండ్ గుర్తించి నోటిఫికేషన్ జారీ చేయాలని, వెట్ ల్యాండ్ వద్ద ఎక్కడైనా పర్యాటకంగా అభివృద్ధి చేయాలంటే 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ వస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వెట్ లాండ్స్ లను ప్రభుత్వ శాఖలకు, అసైన్మెంట్ కు కేటాయించిన వివరాలను గ్రామాల వారీగా అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, వ్యవసాయ, హార్టికల్చర్, అగ్నిమాపక, విద్యుత్, మైన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, సింగరేణి అధికారులు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఎన్నికలలో ప్రజాస్వామిక, విప్లవ, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించండి

### - ప్రజా వ్యతిరేక కూటముల పార్టీల అభ్యర్థులను ఓడించండి - సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) విజ్ఞప్తి



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ లో జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేసే,సేవా గుణం గల ప్రజాస్వామిక, విప్లవ, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని,బూర్జువా, ఫాసిస్టు, ప్రజా వ్యతిరేక కూటముల పార్టీల అభ్యర్థులను ఓడించండి సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం భద్రాచలం సిపిఐ యం ల్ మాసలైన్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఓటరు ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా, మనస్ఫూర్తిగా ఆలోచించి గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే, సేవా గుణంగల, విప్లవ పార్టీల, ప్రజాస్వామిక అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని, బడా బూర్జువా, ఫాసిస్టు పార్టీల ప్రజా వ్యతిరేక అభ్యర్థులను తిరస్కరించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) విజ్ఞప్తి చేస్తున్నది అని ఆయన అన్నారు. గతంలో అధికారంలో వున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో వున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలుగానీ పేదలకు ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, వివిధ పెన్షన్లు, పోడు భూముల పట్టాలు, రైతు, వివిధ కార్మికుల, నిరుద్యోగుల, అంతర్గత రోడ్ల సమస్యల పరిష్కారానికి ఏమి చేశారో ఓట్లు అడగటానికి వచ్చిన నాయకులను ప్రజలు ప్రశ్నించమని రంగారెడ్డి అన్నారు.ఈ ఎన్నికలలో సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజావంథా) రాష్ట్ర వ్యాప్తంగా 100 గ్రామ పంచాయితీలు పోటీ చేస్తున్నది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 గ్రామ పంచాయితీలకు, 2 వందల వార్డులకు తమ అభ్యర్థులను నిలబెడుతుందని ఆయన తెలిపారు. వీరంతా కూడా ప్రజల కోసం నిత్యం పనిచేసేవారే. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అండదండగా ఉంటున్న వారే, పోరాడుతున్న వారే. కనుక ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే అంబేద్కర్ ప్రతిపాదించిన స్ఫూర్తిమాయమై, సారా, డబ్బు, మాంసం, అమలు చేయని పుట్ల కొద్ది హామీలిచ్చి గద్దనెకుతున్నారని ఆయన విమర్శించారు. ఏకగ్రీవం పేరుతో సర్పంచ్ స్థానాలు లక్షలు రూపాయల డబ్బు పెట్టి వేలంలో కొందరు పెత్తందార్లు కాజేస్తున్నారని ఆరోపించారు .నిజంగా ప్రజల కోసం పని చేస్తున్న వారికి అవకాశమే లేకుండా పోతుందని. ఆ విధంగా లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి అక్రమంగా గెలిచిన వారు అవినీతి అధికారుల అండదండలతో గ్రామాభివృద్ధి, సంక్షేమం మరిచి అక్రమ సంపాదన కోసం అక్రమ మార్గాలు చేపడుతున్నారని విమర్శించారు. అందుకే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం॥రాలు దాటినా చాలా పల్లెల్లో నేటికి వీధి దీపాలు, రోడ్ల లేకపోవడ రోడ్లున్నా గుంటలతో నడవలేని పరిస్థితులు, అరకొర విద్యా, వైద్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి సమస్యలు వంటివి ఎన్నో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీలకు కార్యాలయాలు సైతం లేవని . గ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆశించాల్సిన దుస్థితి ఉందని అన్నారు. పైగా ఆర్థిక సంఘం నిధులను పాలక ప్రభుత్వాలు పక్కదారి పట్టించిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. దీనితో ఆదాయ వనరులు లేక గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లటానికి కూడా గ్రామ పంచాయితీలు నానా తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దుస్థితి మారాలంటే గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేసే, త్యాగపూరిత, సేవాగుణం గల ప్రజాస్వామిక అభ్యర్థులకు మద్దతిచ్చి గెలిపించుకోవాలని, ఆర్థిక ప్రలోభాలకు, డబ్బులకు, మోసాలకు, సారాకు లొంగి ఓట్లు వేసి నష్టపోవద్దని ఓటరుకు, ప్రజలకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో కెచ్చెల కల్పన పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు, దాసరి సాయన్న డివిజన్ కమిటీ సభ్యులు, మునిగేలా శివ ప్రశాంత్ డివిజన్ కమిటీ, మునిగేలా మహేశ్వరి పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్

**కొత్తగూడెం, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** జిల్లా కోర్టు నందు డిసెంబర్ 21వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. 1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ ఫండ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు 11.టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



### గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తు పై
## సమీక్ష పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా.. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని,అన్నారు.మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు.సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %డ% ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

### తల్లాడ స్వతంత్ర అభ్యర్థిగా
## నామినేషన్ దాఖలు చేసిన మెహరాజ్



**తల్లాడ, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మేజర్ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా షేక్. మెహరాజ్ (రోబో) గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. తల్లాడ పంచాయతీ జనరల్ కు కేటాయించటంతో బీసీ కేటగిరీలో భాగంగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఆయన తల్లాడలో ర్యాలీ ద్వారా వెళ్లి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి )

ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 06 న దేవరకొండ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం (వ్యవసాయ మార్కెట్ యార్డు) లో ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు అంతా కూడా కలిసికట్టుగా పనిచేయాలనివారు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పీటీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, నాయకులు అందరూ పాల్గొన్నారు.

## గుండె పోటుతో వీడియో జర్నలిస్టు మృతి

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):
బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ కార్యక్రమంలో వీడియో తీస్తూ ఆజ్ తక్ చానెల్ కెమెరా మెన్(వీడియో జర్నలిస్టు) దామోదర్ గుండె పోటుతో





కుప్పకూలాడు. గురువారం మధ్యాహ్నం జీడిమెట్లలో జరిగిన కేటీ ఆర్ ప్రోగ్రాం ను వీడియో తీస్తూ హఠాత్తుగా కిందపడపోయిన దామోదర్ ను పోలీసులు హుటాహుటిన వెంటనే స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం దామోదర్ మృతి చెందారు. తెలంగాణ సీనియర్ వీడియో జర్నలిస్టు దామోదర్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, నాయకులు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దామోదర్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తాను పార్టీ స్థాపించిన తొలినాటి నుంచి తెలంగాణ ఉద్యమ వార్తల కవరేజ్‌లో చురుకుగా పాల్గొనేవాడని గుర్తు చేసుకున్నారు. గాంధీ ఆసుపత్రిలో దామోదర్ మృతదేహానికి కేటీఆర్ నివాళులు అర్పించారు. దామోదర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులతో కేటీఆర్ మాట్లాడారు. అనంతరం అనంతరం దామోదర్ మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు.

### టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య సంతాపం

సీనియర్ వీడియో జర్నలిస్టు దామోదర్ ఆకస్మిక మృతి అత్యంత బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామి డిసోమయ్య విచారం వ్యక్తం చేశారు. దామోదర్ మృతికి ఆయన సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

# ఆదిలాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం అన్ని చర్య లు తీసుకుంటుందని తెలిపారు. పేద ప్రజల ఆశీస్సులతో ఎ న్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, త్వర లో హైదరాబాద్ లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల ను ఆహ్వానిస్తున్నామని తెలి పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పక్షాలను సైతం కలుపుకుని ప్ర జల సంక్షేమానికి కృషి చేస్తామ ని తెలిపారు. ఆదిలాబాద్ జి ల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భూసేకరణకు జీ వో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కొరకు భూమి కేటాయిస్తే కేంద్ర ప్రభు త్వం అవసరమైన అనుమతు లు, నిధులు మంజూరు చేసేం దుకు అంగీకరించిందని, సంవ త్సరం లోగా ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ పనులను ప్రారంభించి ఎయిర్ బస్సులను నడి పిస్తామని తెలిపారు. ప్రభు త్వం ప్రజాపాలన చేస్తుందని, కొమురం భీమ్, రాంజీ గోండు స్ఫూర్తితో ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించడమే కాకుండా అమ రుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి, నష్టపరి హారం అందించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. రా బోవు 2 నెలలలో ప్రత్యేకమైన ప్రణాళికలు తీసుకొని ఇక్కడికే వచ్చి, ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లాలో నెలకొన్న సమస్యలపై అధికారులను, ప్రజా ప్రతినిధు లను ఒకచోట చేర్చి నివేదికలు స్వీకరించి పరిష్కారం దిశగా చ ర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో తుమ్మిడిహెట్టి నుండి చేవెళ్ల వరకు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందిం చేందుకు 38 వేల 500 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు ని ర్మాణానికి అంచనా కొరకు టెం డర్లు పిలవడం జరిగిందని, వ్యవసాయ భూములకు గోదా వరి నీటి అందించేందుకు చర్య లు తీసుకుంటున్నామని తెలి పారు. ఈ ప్రాంతంలోని అపార మైన సున్నపు గనులను విని యోగించుకుని సిమెంటు కర్మా గారాలను నెలకొల్పి స్థానిక ని రుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటామ ని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూ ల్స్, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, ప్రభుత్వ వైద్య కళా శాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించ డం జరుగుతుందని, ఖమ్మం లో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్సెస్ యూని వ ర్సిటీ మంజూరు చేసి పనులు ప్రారంభించామని, ఆదిలాబాద్ లో విశ్వవిద్యాలయం ఏర్పాటు కు ప్రభుత్వం బాధ్యత తీసు కుంటుందని తెలిపారు. ప్రభు త్వం అధికారం చేపట్టిన మొద టి రోజు నుండి భర్తీ చేసేందుకు కృషి చేసి 61 వేల మంది నిరు ద్యోగులకు ఎల్.బి. స్టేడియం లో ప్రజల సాక్షిగా నియామక పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. పారదర్శకంగా పరీక్షల నిర్వహించి 562 మం ది గ్రూప్ 1 అధికారులను ని యమించామని, గ్రూప్ 2లో 785 మందికి, పోలీస్, వైద్య శాఖ తో పాటు ఇతర శాఖల లో ఉ ద్యోగాలు కల్పించి తెలం గాణ పునర్నిర్మాణంలో యువ తను భాగస్వామ్యులను చేయ డం జరిగిందని తెలిపారు. రా బోవు రోజులలో మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసు కుంటామని, తెలంగాణ యువ త అధికారులుగా, ఉద్యోగులు గా తెలంగాణ పునర్నిర్మాణం లో పాలు పంచుకోవాలని తె లిపారు. తెలంగాణ ఆడబిడ్డ లకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి 2 సంవత్స రాల కాలంలో 8 వేల 100 కో ట్ల రూపాయలు ప్రభుత్వం చె ల్లించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డ లను 1 వేయి బస్సులకు య జమానులను చేసామని, సౌర




విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చే శామని, పెట్రోల్ బంకుల నిర్వా హణకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలోని ఆడబిడ్డలను అన్ని వ్యాపార రంగాలలో ప్రో త్సహించి ఆర్థిక అభివృద్ధి సా ధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు చీర సారె పెట్టే తెలంగాణ సాంప్ర దాయాన్ని కొనసాగిస్తూ గ్రామీ ణ ప్రాంతాలలో 65 లక్షల మం ది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీ రలను అందించడం జరిగింద ని, మార్చి–2026 నెలలో ము న్సిపాలిటీలలోని మహిళలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కోటి మంది ఆడబి డ్డలను కోటీశ్వరులను చేసేం దుకు కృషి చేస్తామని, కుటుం బ మర్యాదను నిలబెట్టే విధం గా ఆడబిడ్డలను ఇంటి యజ మానులను చేశామని తెలిపా రు. దేశంలోనే వరి పంట మొద టి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలబడిందని, రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని, సన్నరకం వడ్ల కు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తు న్నామని తెలిపారు. చౌక ధర ల దుకాణాల ద్వారా రేషన్ కా ర్డుదారులకు సన్నబియ్యం అం దించడం జరుగుతుందని, రా ష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మంది ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో భోజనం చేస్తు న్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇక టిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని అందులో ఇక ఏమీ లేదని అనేక దోపిడీలు చేసి దోచుకున్న సొమ్మును పంచుకునేందుకు కొట్లాటలు చేసుకుంటున్నారని ప్రతిరోజు ఆ పార్టీలో పైసల పం చాయితీలే తప్ప ఏమి లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో యువత రాజకీయం వైపు వెళ్ళవద్దని భవిష్యత్తును ఆలో చించి మంచిగా చదువుకొని ఉ న్నతులుగా ఎదగాలని, ఉ న్నత ఉద్యోగాలకు సిద్ధం కా వాలని సూచించారు. గ్రామా లలో మంచి సర్పంచు లను ప్రజలు ఎన్ను కోవాలని గ్రా మాలకు నిధులు ఇచ్చి అభి వృద్ధి చేసే బాధ్యత తాను తీ సుకుంటానని అన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ పేదల పక్షపాతి అయిన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చే స్తుందని తెలిపారు. పేద విద్యా ర్థులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా నాణ్యమైన విద్య ను అందించేందుకు 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల లను ఏర్పాటు చేసి విద్యను అందించేందుకు చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలి పారు. రైతు సంక్షేమంలో భా గంగా గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు ఎకరా నికి 10 వేల రూపాయల చొ ప్పున నష్టపరిహారం అందించ డం జరిగిందని, ఈ సంవత్స రం జరిగిన నష్టంపై చర్యలు తీ సుకుని రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైజిం గ్ తెలంగాణ 2047 కార్యక్ర మంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరి సమస్యల పరిష్కా రానికి దూర దృష్టితో ప్రణాళిక రూపొందించి రాష్ట్రంలో లక్షలా ది కోట్ల రూపాయల పెట్టుబడు లతో పెద్ద ఎత్తున చర్యలు తీ సుకోవడం జరుగుతుందని తె లిపారు.ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో వందల కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిం దని తెలిపారు. జిల్లా సామాజి క, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని తెలిపారు. ఆదిలా బాద్ శాసనసభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణ జి. ఓ. జారీ చేయడం సంతోషంగా ఉ ందని తెలిపారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుతో జిల్లాలోని విద్యార్థులకు సకల సదుపా యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని తెలిపా రు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా 40 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆదిలాబాద్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభిం చాలని, రైతులు తమ పొలాల కు వెళ్లే విధంగా సౌకర్యాలు క ల్పించాలని కోరారు. 30 సంవ త్సరాలుగా జిల్లాలో మూసి ఉ న్న సిమెంట్ ఫ్యాక్టరీని పనరుద్ధ రించాలని, నిరుద్యోగ యువ తకు ఉపాధి కోసం తెరవాలని, కోర్టా –చనాక ప్రాజెక్ట్ పనులు 95 శాతం పూర్తయ్యాయని, మిగిలిన భూసేకరణ పనులు పూర్తి చేస్తే దాదాపు 65 వేల ఎ కరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఆది లాబాద్ పట్టణంలోని కొము రంభీం ఆదివాసీ కాలనీలో గు డిసెలలో నివసిస్తున్న 2 వేల కుటుంబాల వారికి పట్టాలు ఇ వ్వాలని, జైనథ్ లోని లక్ష్మీ నా రాయణ ఆలయం, బేల మం డలంలో సదల్పూర్ లో బైరాన్ దేవ్ శివుని ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు జారీ చేయాల ని, రైతులను ఆదుకోవాలని, జొన్న పంటను కొనుగోలు చే యాలని కోరారు.సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అదిలాబాద్ మున్సిపల్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇండియన్ ఆయి ల్ పెట్రోల్ బంక్, కలెక్టరేట్ భ వన సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్, పోలీస్ గృహ సము దాయం, యంగ్ ఇండియా ఇం టిగ్రేటెడ్ స్కూల్ అభివృద్ధి ప నులకు సిఎం శిలాఫలకాలు ఆవిష్కరించారు.అనంతరం పట్టణ మహిళా సమాఖ్య – 160 స్వయం సహాయక సం ఘాలకు 19 కోట్ల 69 లక్షల 33 వేల రూపాయల బ్యాంకు రు ణం చెక్కును అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆ యిల్ ప్రతినిధి పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల షాక్

మొదటిపేజీ తరువాయి..

మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్‌ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్‌ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమ య్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉ ందని సైబర్ నిపులు చెబుతున్నారు.






## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

మొదటిపేజీ తరువాయి..

నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉ త్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

## సర్ ప్రక్రియ కోసం అదనపు సిబ్బంది

మొదటిపేజీ తరువాయి..

కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉ ందన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967